పట్టాలెక్కనున్న అమృత్ 2.0



నరసరావుపేటలోని కత్తవ చెరువు

చేపట్టాల్సిన పనులు ఇలా..

- నీటి పథకాల విస్తరణ, చెరువుల ఆధునికీకరణ, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం.
- రానున్న 25 ఏళ్లలో పెరిగే జనాభాకు అనుగుణంగా తాగు నీటి పథకాల విస్తరణ.
- 24/7 నీటిని సరఫరా చేసే దిశగా నీటి పథకాల అభివృద్ధి, మురుగునీటి సమస్యలపై దృష్టి సారించడం.
- పట్టణాల్లో భూగర్భ జలాల పెంపు, చెరువుల పూడిక తీత, కట్టల పటిష్టత, వీటిపై వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం.
- పట్టణాల్లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సెంటు స్థలం కాలనీలకు తాగు నీటి సరఫరా, పైపులైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, గృహాలకు కుళాయి కనెక్షన్‌లు.

పురపాలక సంఘాల్లో అమృత్ 2.0 పథకం పనులు పట్టాలెక్కనున్నాయి. రెండు సార్లు వాయిదా పడిన టెండర్లు ఎట్టకేలకు తిరిగి నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో టెండర్లు నిర్వహించేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. రానున్న నాలుగు రోజుల్లో టెండర్లు నిర్వహించనున్నట్లు సదరు అధికారులు తెలిపారు. రూ.975.56 కోట్లు వ్యయంతో పనులు చేపట్టనున్నారు. పనులకు వినియోగించే మెటీరియల్ కొత్త ప్రామాణిక రేట్లు ప్రకారం టెండర్ నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

- టెండర్ నిర్వహణకు అనుమతి
- రూ.975.56 కోట్లతో పనులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని గుంటూరు నగరంతో సహా మునిసిపాలిటీల్లో అమృత్ పథకం కింది 54 పనులకు రూ.975.56 కోట్ల వ్యయం చేయనున్నారు. ఈ పనులన్నింటిని ఒకే టెండర్ కింద (మిగతా 6వ పేజీలో)



అమృత్ పథకంలో ప్రతిపాదించిన పిడుగురాళ్ల చెరువు

మున్సిపాల్టీల వారీగా అమృత్ 2.0 నిధులు ఇలా..

మునిసిపాల్టీ	నిధులు (కోట్లలో)
నరసరావుపేట	29.42
చిలకలూరిపేట	161.30
దాచేపల్లి	49.62
పిడుగురాళ్ల	36.26
గురజాల	18.62
సత్తెనపల్లి	0.72
మాచర్ల	37.53
గుంటూరు	381.03
మంగళగిరి,తాడేపల్లి	68.21
తెనాలి	61.61
పొన్నూరు	22.10
చీరాల	32.98
బాపట్ల	25.32
రేపల్లె	45.74
అద్దంకి	5.10



వేమూరు: బూతుమల్లిలో నీట మునిగిన వరి పైరు



రేపల్లె: మోకాళ్లలోతులో ఉన్న బస్టాండ్ రోడ్డు

ఎండ.. వాన

కళ్లు చెదిరేలా ఎండ.. అంతలోనే నల్లని కారు మబ్బులు కమ్మేయడం. ఆపై ఆకాశం గర్జించినట్లు మేఘాలు నీటిని కుమ్మరిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ విచిత్ర పరిస్థితి గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అత్యధికంగా పల్నాడు జిల్లాలో అక్కడక్కడ కనిపించింది. శుక్రవారం కూడా పలు ప్రాంతాల్లో ఇదే విధంగా ఎండ మండించగా అంతలోనే భారీగా వర్షం పడింది. మళ్లీ అంతలోనే వర్షం ఆగిపోగా సూర్యుడు దర్శనమిచ్చాడు. క్లౌడ్ బరెస్ట్ అయిందా అన్నట్లు అక్కడక్కడ భారీగా వర్షం పడింది. వాన పడదని బయటకు వచ్చిన ప్రజలు కుంభవృష్టిలా పడిన చినుకులతో తడిసిముద్దయ్యారు. వర్షంతో కొన్ని ప్రాంతాల్లోని వీధులు చెరువుల్లా మారగా మరికొంత దూరంలో ఆ ఆనవాళ్లు లేవు. ఈ విచిత్ర పరిణామాలతో రైతులు నిండామునిగారు. చేతికంది వచ్చిన వరి, పత్తి తదితర పైర్లు నీట మునిగాయి. కొన్ని రోజులుగా కురుస్తోన్న వర్షాలతో దిగుబడులు తగ్గిపోతా యని రైతులు ఆందోళన చెందుతున్నారు.

- క్లౌడ్ బరస్ట్‌ను తలపించేలా వానలు
- వరి పైరుకు రోజురోజుకు పెరుగుతున్న నష్టం
- 27 నుంచి మళ్లీ వర్షాల హెచ్చరికతో రైతుల్లో వణుకు
- నిజాంపట్నంలో కొనసాగుతున్న మూడో నెంబరు హెచ్చరిక



జలమయమైన రేపల్లె మున్సిపల్ ఆఫీస్ రోడ్డు

(బాపట్ల, రేపల్లె, ఆంధ్రజ్యోతి) అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ద్రోణి ప్రభావంతో శుక్రవారం కూడా కొన్ని ప్రాంతాల్లో వర్షం పడింది. మరికొన్ని ప్రాంతాల్లో ఎండ కాసింది. మూడు రోజులుగా వదలకుండా వర్షం పడగా శుక్రవారం ఉదయం సూర్యుడు కనిపించాడు. దీంతో వర్షం పోయిందని రైతులు సంతోషించారు. పంట నష్టం కొంత తగ్గుతుందని ఆశపడ్డారు. అయితే వారి సంతోషం క్షణకాలం కూడా నిలువలేదు. ఎండ వచ్చిందనుకునేలోపే భారీగా వర్షం పడింది. శుక్రవారం సాయంత్రం వరకు ఇదే తరహా పరిస్థితి కనిపించింది. మధ్యాహ్నం లోపు కురిసిన వర్షాలకు పట్టణాలు, గ్రామాలు (మిగతా 8వ పేజీలో)

ట్రావెల్స్.. టెర్రర్



2024లో చిలకలూరిపేట వద్ద జరిగిన బస్సు ప్రమాదం (పాత చిత్రం)

కర్నూలు ఘటనతో ఉలికిపాటు

- బస్సు ప్రయాణంపై భయాందోళనలు
- ప్రైవేటు సర్వీసులపై కొరవడిన నిఘా
- నిబంధనలు కఠినంగా ఉండాలంటున్న ప్రయాణికులు

నిబంధనలు గాలికి...

ట్రావెల్స్ బస్సులకు సంబంధించి 2024 ఏప్రిల్లో ఏఐఎస్ 119 గైడ్‌లైన్స్ అందుబాటులోకి తెచ్చింది. అయితే నిర్వాహకులు వాటికి పాతరేస్తున్నారు. పరిమితికి మించి విండోలు క్లోజ్ చేసి అదనపు సీట్లు వేస్తున్నారు. వెనుక సర్వీస్ డోరు తొలగిస్తున్నారు. ఐదు ఎమర్జెన్సీ విండోలు ఉండాలి కానీ పట్టించుకోవడంలేదు. ఇద్దరు డ్రైవర్లు ఉండాలి. నిర్ణీత సమయాన్ని అనుసరిస్తూ వారు డ్రైవింగ్ చేయాలి. అలాగే ఫిట్‌నెస్ పరీక్షలు జరగాలి. అయితే ఇవేవీ అమలు కావడం లేదు. కొందరు అధికారులు మామూళ్ల మత్తులో ట్రావెల్స్ బస్సులను పట్టించుకోవడం లేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ట్రావెల్స్ ఫిట్‌నెస్‌లపై వివరాల కోసం ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఆర్టీవో రామకృష్ణారెడ్డిని సంప్రదించగా వాటికి సంబంధించిన వివరాలు తమ వద్ద ఉండవని సమాధానమిచ్చారు.

చీరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆకర్షణీయ రంగులు, విద్యుత్ దీపాల వెలుగుల్లో కనిపించే ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణాలపై భయాందోళనలు నెలకొంటున్నాయి. గతంలో ఎన్నో ఘటనలు చోటుచేసుకున్నా అటు ట్రావెల్స్ నిర్వాహకులు.. ఇటు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. కర్నూలు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న బస్సు దహనం ఘటన నిదర్శనంగా కనిపిస్తోంది. రైళ్లలో రిజర్వేషన్లు దొరక్క, ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేక పోవడంతో ఎక్కువమంది ట్రావెల్స్‌పై ప్రయాణాలకు మొగ్గుచూపుతున్నారు. ఇదే అదునుగా వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం నగరాలకు ట్రావెల్స్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్నారు. ఆయా బస్సులు ప్రమాదాల బారిన పడుతున్నా తప్పనిసరి పరిస్థితుల్లో వాటినే ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. ఎలాగోలా సర్దుకుంటే తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చన్న ప్రయాణికులు ఆశతో ట్రావెల్స్ నిర్వాహకులు జేబులు నింపుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో కొన్ని ట్రావెల్స్ నిర్వాహకులు నిబంధనలకు పాతర వేస్తున్నారు.

తప్పించుకునే అవకాశం మృగ్యం..

ట్రావెల్స్ బస్సుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే తప్పించుకునే అవకాశం ఉండటం లేదు. దీంతో ప్రయాణికులు బస్సులోనే సజీవ దహనం అవుతున్న సంఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. 2024 మే 15 తెల్లవారుజామున చీరాల నుంచి హైదరాబాదు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు పర్చూరు చిలకలూరిపేట మధ్య టిప్పర్ లారీని ఢీకొట్టి మంటలు చెలరేగి ఆరుగురు సజీవ దహనమయ్యారు. తాజాగా కర్నూలులో జరిగిన ఘటనలో 20 మంది సీట్లలోనే కాలిపోయారు. ఇలా ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో పొగలు వ్యాపించి ఎటువెళ్లాలో, ఎలా తప్పించు కోవాలో తెలియని పరిస్థితుల్లో మంటల్లో మాడిమసైపోతున్నారు. ఎమర్జెన్సీ డోర్‌లో నుంచి అందరూ తప్పించుకోలేక పోతున్నారు. దీంతో మహిళలు, పిల్లలు,వృద్ధులు మృతి చెందుతున్నారు. అద్దాలు పగలగొట్టడానికి కావాల్సిన పరికరాలు అందుబాటులో లేకపోవడం కూడా మృతుల సంఖ్య పెరగడానికి కారణమని తెలుస్తుంది.

కొత్తపేట ఎన్నిక వాయిదా

పిటిషనర్ వాదనకు హైకోర్టు సమర్ధన • తదుపరి ఉత్తర్వులు అందేవరకు నిలుపుదల

కొత్తపేట(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ ఎన్నిక వాయిదా పడింది. వచ్చే నెల 3న ఎన్నికకు సంబంధించి ఇటీవల ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే సమయాభావం, ప్రకృతి విపత్తులతో అభ్యంతరాలు తెలుపుతూ గ్రామస్థులు గురువారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు శుక్రవారం పిటిషనరు వాదనను సమర్ధించింది. ఈక్రమంలోనే మధ్యంతర స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. అయితే తన నుంచి నామినేషన్ స్వీకరించలేదని శుక్రవారం స్వతంత్ర్యఅభ్యర్థి చుండూరు వాసు పంచాయతీ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. మరికొందరు వాసుకు మద్దతు తెలుపుతూ ఆందోళనలో పాల్గొన్నారు. సీఐ నాగభూషణం వారికి సర్ది చెప్పేందుకు యత్నిం చగా వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎన్నికలు అధికారులు కార్యాలయం నుంచి వెళ్లిపోవడంతో ఆందోళనకారులు అక్కడ నుంచి వెళ్లి పోయారు.

జలసంధిపై చట్ట ప్రకారం న్యాయం చేస్తాం

విచారణాధికారిగా జేసీ నియామకం • మత్స్యకారులకు మేలు చేస్తామన్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈపూరుపాలెం రొంపేరు జలసంధి సమస్యపై చట్టప్రకారం నిబంధనలు అనుసరించి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. జలసంధి వివాదంపై ఏర్పాటైన కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఆర్‌జడ్ ఉల్లంఘనపై పరిశీలిస్తామన్నారు. న్యాయస్థానం సూచించిన నేపథ్యంలో బూర్ల వెంకట్రావు వాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమిస్తామన్నారు. సున్నితమైన ఈ అంశాన్ని త్వరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వానికి సహకరించాలని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. అనుమతి లేకుండా రాస్తారోకోలు, నిరసనలతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదన్నారు. సమావేశంలో డీఆర్‌వో జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, మత్స్యశాఖ డీడీ గాలి దేవుడు, జలవనరుల శాఖ ఈఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రభుత్వం దృష్టికి విపత్తుల నష్టం

• ఆదుకుంటామని రైతులకు ఆనందబాబు హామీ

వేమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విపత్తుల నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఆదుకుంటామని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు రైతులకు భరోసా ఇచ్చారు. వాయుగుండం ప్రభావంతో వర్షాలతో కోతకు సిద్ధమవుతున్న వరి నష్టపోగా శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. మండలంలోని జంపని, బూతుమల్లి, వేమూరు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ క్రమంలో పడిపోయిన పైరు, చేలల్లో నీరు నిలిచిందని తాము నష్టపోతామని రైతులు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఆనందబాబు విలేకర్లతో మాట్లాడుతూ వీడని వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత సంవత్సరం నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుందన్నారు. ఇటీవల వరదలతో లంక ప్రాంతాల రైతులకు కూడా అపార నష్టం జరిగిందని, వారిని కూడా ప్రభుత్వం ఆదుకుందన్నారు. ప్రస్తుతం ఏర్పడిన నష్టంపై అధికారుల ద్వారా సర్వే నిర్వహించి నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఆదుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ఏవో ప్రేమ్‌సాగర్, టీడీపీ పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిశోర్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు వరప్రసాద్, వేమూరి శేషుబాబు, బండారు సూరిబాబు, కన్నధార తాతాజీ, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, యలవర్తి సురేంద్ర, గంటా శ్రీనివాసరావు, అన్నే ప్రసాద్ పాల్గొన్నారు.



వర్షాలకు దెబ్బతిన్న వరికంకులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

27 నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ ఎంపికలు

గుంటూరు(క్రీడలు) అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి నవంబరు 3 వరకు అండర్ 19 బాల బాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి నరసింహారావు పేర్కొన్నారు. యోగ పోటీలు ఈనెల 27న రావెల జిల్లా పరిషత్ పాఠశాలలో, క్యారమ్స్ త్రో బాల్, రోప్ స్కిప్పింగ్ పోటీలు 28న చుండూరు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కళాశాల లో, హాకీ, టెన్నికాయిట్ పోటీలు 29న నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నవంబర్ 1న దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హ్యాండ్ బాల్ పోటీలు 3 న నరసరావుపేట సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో జరగనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు ఎంపికలకు హాజరు కావలసిందిగా కోరారు.

మిర్చి అమ్మకాలపై వాతావరణం ఎఫెక్ట్

● యార్డులో మూడు రోజులుగా పడిపోయిన కొనుగోళ్లు
● 50 శాతం వరకు తగ్గిన విక్రయాలు

గుంటూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ముసురు వాతావరణంతో గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మిర్చి యార్డులో లావాదేవీలు తగ్గాయి. గత మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. గత వారం వరకు రోజుకు 50 వేలకు పైగా మిర్చి టిక్కీలు విక్రయానికి రైతులు తీసుకురాగా.. దీపావళి పండగ సందర్భంగా నాలుగు సెలవు దినాలు రావడం, ఆ తర్వాత నిత్యం ముసురు వర్షం కురుస్తుండటంతో బయ్యర్లు కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో దాదాపుగా సగానికి సగం శాతం మిర్చి అమ్మకాలు తగ్గాయి. మళ్లీ శని, ఆదివారం యార్డులో మిర్చి లావాదేవీలకు సెలవు దినాలు. ఈ నేపథ్యంలో వ్యాపారులంతా.. వచ్చే వారం నుంచి మార్కెట్ ఊపందుకోవాలని కోరుకొంటున్నారు. అయితే ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ట్రేడర్ల ఆశలు తీరే పరిస్థితి కనిపించడం లేదు.

మిర్చికి ప్రస్తుతం అన్‌సీజన్ అయినప్పటికీ కోల్డ్‌స్టోరేజ్‌లలో ఉన్న నిల్వలు కారణంగా రోజుకు 50 వేలకు పైగా టిక్కీలను బయ్యర్లు కొనుగోలు చేసి ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. దీంతో ధర కూడా మెల్లగా పెరుగుతోంది. క్వాలిటీ బాగా ఉన్న మిరపకాయలకు క్వింటా రూ.16 వేల వరకు ధర లభిస్తోంది. సీజన్‌లో కేవలం రూ. 8 వేల నుంచి రూ. 10 వేల మధ్యనే ధర వచ్చింది. ఈ నేపథ్యంలో కొంతలో కొంతైనా నిలదొక్కుకోగలుగుతున్నామని రైతులు భావిస్తున్నారు. అయితే వరుస సెలవుదినాలు, ముసురు వర్షం కోల్డ్‌స్టోరేజ్‌ల నుంచి సరుకు బయటకు తీయనీయకుండా ఆటంకాలు కలిగిస్తున్నాయి. ఒక పక్క డిసెంబరు నెల సమీపిస్తుండటం, మరోవైపు కోల్డ్‌స్టోరేజ్‌లలో ఇంకా 38 లక్షలకు పైగా మిర్చి టిక్కీలు నిల్వ ఉండడంతో.. రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందుకు కారణం డిసెంబరు నుంచి కర్నూలు జిల్లా రైతులు కొత్త మిర్చి పంటని విక్రయానికి తీసుకురానున్నారు.

ఈ నెల 22న 31,782 మిర్చి టిక్కీలను రైతులు యార్డుకు తీసుకురాగా అందులో 29,896 విక్రయం జరిగాయి. 23న 35,492 టిక్కీలు తీసుకురాగా 36,297 టిక్కీలు అమ్ముడయ్యాయి. శుక్రవారం 38,284 టిక్కీలు తీసుకురాగా 34,239 విక్రయమయ్యాయి. గత కొన్ని వారాలతో పోల్చితే ఈ వారం కనీసం 2.50 లక్షల మిర్చి టిక్కీలు విక్రయం జరగాల్సి ఉంది. సెలవులు, వాతావరణంలో మార్పులు కారణంగా 90 వేల టిక్కీల విక్రయం మాత్రమే జరిగింది. దీని వలన కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వలు తగ్గడం లేదు. మరోవైపు మార్కెట్ ఫీజు వసూళ్ల పైనా ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది మిర్చి యార్డుకు మార్కెట్ ఫీజు రూపంలో రూ. 110 కోట్లకు పైగా టార్గెట్‌ని మార్కెటింగ్ శాఖ విధించింది. ఆ లక్ష్యానికి చేరుకోవాలంటే కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వలు విక్రయం జరగాలి. ఈ నేపథ్యంలో వాతావరణం అనుకూలించాలని అంతా కోరుకొంటున్నారు.

ఏఎన్‌యూ తాత్కాలిక వీసీగా కె.గంగాధరరావు బాధ్యతలు


తాత్కాలిక వీసీ ఆచార్య కె.గంగాధరరావు

ఏఎన్‌యూ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మరోమారు తాత్కాలిక వీసీగా కె.గంగాధరరావును నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ శుక్రవారం ఏఎన్‌యూ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీచేసింది. కొన్ని రోజులుగా వర్శిటీకి వీసీ లేక ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా పరిపాలన కొనసాగుతోంది. ముఖ్యమైన ఫైల్స్, జీతాలు ఆగిపోయాయి. ఎప్పుడూ లేని విధంగా వీసీ చాంబరుకు రాకపోకలు బంద్ అయ్యాయి. శాశ్వత వీసీగా ఎస్వీ సత్యనారాయణ రాజు బాధ్యతలు చేపట్టేందుకు సమయం పట్టే అవకాశం ఉన్నందున.. తాత్కాలిక వీసీ కోసం రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని రోజుల క్రితం ఉన్నత విద్యాశాఖకు లేఖ వెళ్లినట్లు సమాచారం. కె.గంగాధరరావు తాత్కాలిక వీసీగా బాధ్యతలు చేపట్టారు. శాశ్వత వీసీ వచ్చేంత వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. ఆగిపోయిన కొన్ని ముఖ్యమైన ఫైల్స్ పై సంతకాలు చేసినట్లు సమాచారం. రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు వీసీకి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్యం

● సమీక్ష సమావేశంలో తూర్పు ఎమ్మెల్యే నసీర్


సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, రమణ యశస్వి

గుంటూరు మెడికల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ తీసుకువస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, జీజీహెచ్ అభివృద్ధి సంఘం కో-చైర్మన్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో వైద్యులు, విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సమావేశంలో.. వివిధ అంశాలను ఆయన సమీక్షించారు. ఆగస్టు సమీక్షలో విభాగాధిపతులు ఆసుపత్రికి కొన్ని వైద్య పరికరాలను సమకూర్చాలని కోరగా.. రాష్ట్రంలో ఇతర ఆసుపత్రులలో వాడకుండా నిరుపయోగంగా ఉన్న 21 వైద్య పరికరాలను ప్రభుత్వం ద్వారా గుంటూరు జీజీహెచ్‌కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, విభాగాధిపతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులు ఎమ్మెల్యేకు పలు సమస్యలు వివరించారు. పరికరాలు, సిబ్బంది కొరత వంటి అంశాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై ఎమ్మెల్యే నసీర్ స్పందిస్తూ.. ఆసుపత్రిలో సమస్యలపై సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అత్యవసర విభాగంలో వచ్చే రోగులకు సత్వరం సేవలు అందించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అన్ని విభాగాల వైద్యులు ప్రణాళిక ద్వారా సజావుగా నడిచేలాగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ అత్యవసర విభాగం నుంచి రోగుల్ని వార్డుకు తరలించేందుకు ఆరుగురిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్య విభాగాన్ని వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులు డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, కార్పొరేటర్ పోతురాజు సమత, వైద్యులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి వర్సిటీ ప్రధాన దారులన్నీ జలమయం

ఏఎన్‌యూ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రధాన దారులన్నీ జలమయమయ్యాయి. చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. పరీక్ష భవనం, హిందీ విభాగం ఎదుట మోకాళ్ల లోతు నీరు నిల్వ ఉంటోంది. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. రోడ్లకు ఇరువైపులా సైడ్ కాల్వలు నిర్మించి సమస్యను పపరిష్కరించాలని వారు కోరుతున్నారు. చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


రోడ్డుపై నిలబడిపోయిన వర్షపు నీరు

అమరావతి - బెల్లంకొండ రహదారికి రూ.25 కోట్లు మంజూరు


ఆర్థిక మంత్రి కేశవ్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్(ఫైల్ ఫోటో)

పెదకూరపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అమరావతి నుంచి బెల్లంకొండ రహదారి నిర్మాణానికి రూ.25 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. నెల రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డిని కలసి రహదారి నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరినట్లు వెల్లడించారు. దీంతో ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు ఈ రహదారి ఎంతో అవసరమన్నారు. నిలిచిపోయిన అమరావతి నుంచి బెల్లంకొండ రహదారి నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భాష్యం చెప్పారు.

డివైడర్ దాటుతూ లారీ కిందపడిన యువకుడు

● చికిత్స పొందుతూ మృతి


డివైడర్ దాటుతూ లారీ కింద పడిన ఉదయ్‌కిరణ్

కర్లపాలెం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కర్లపాలెంలోని కిరణా వ్యాపారి మద్దుల భాస్కరరావు కుమారుడు ఉదయ్‌కిరణ్ కర్లపాలెం సెంటర్‌లో రోడ్డు డివైడర్ దాటుతూ ప్రమాదవశాత్తు లారీ వెనుక టైరు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఉదయ్ కిరణ్‌ను చికిత్స నిమిత్తం గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించగా.. శుక్రవారం సాయంత్రం అతను మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులున్నారు. ఈ ఘటనపై కర్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బులు తీసుకొని..
మోసం చేశాడంటూ ఫిర్యాదు

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండలం దేవినూతల గ్రామానికి చెందిన వల్లు రామకృష్ణ జేసీబీ స్టిక్ తయారీ కోసం నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన బొడ్డు ప్రకాష్‌కు రూ. 3.30 లక్షలు ఇచ్చాడు. ప్రకాష్ బాపట్ల చీలురోడ్డు సెంటర్‌లో వారంరోజులపాటు ఉండి తయారు చేస్తున్నానంటూ చెబుతూ సామాను తీసుకొని వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి రాకపోవటంతో శుక్రవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన షోకాజ్ నోటీసును ఈవోపీఆర్డీ విజయబాబు అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు పలుమార్లు రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీలలో రూ.1.80 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. ఇందులో గ్రామ సర్పంచ్ దారా కిరణ్మయి రూ.60,09,386 నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు.

కొత్తలూరు వెళ్లే మార్గంలో దారిదోపిడీ

శావల్యాపురం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఒంటరిగా వెళ్తున్న వ్యక్తిని ఆపి దారిదోపిడీకి పాల్పడిన ఘటన శావల్యాపురం నుంచి కొత్తలూరు వెళ్లే మార్గంలో గురువారం రాత్రి జరిగింది. ద్విచక్ర వాహనదారుడి నుంచి బంగారం, నగదు అపహరించుకుపోయారు. స్థానికుల వివరాల ప్రకారం కొత్తలూరు గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి కోటేశ్వరరావు శావల్యాపురంలో సరుకులు తీసుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్నాడు. మార్గ మధ్యంలో కొండవాగు మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ దాటుతుండగా వెనుక నుంచి ముగ్గురు ఒకే ద్విచక్ర వాహనంపై వచ్చి కోటేశ్వరరావును అడ్డగించారు. అతనిని బెదిరించి చేతికున్న రూ.లక్ష విలువజేసే ఉంగరం, మొబైల్‌ఫోన్‌ను, జేబులోని రూ.1000 నగదు లాక్కొన్నారు. కోటేశ్వరరావును ముగ్గురూ దాడి చేసి కొట్టారు. అతని ద్విచక్రవాహన తాళాన్ని తీసుకొని అక్కడి నుంచి ఉడాయించారు. కొంతసేపటికి తేరుకొన్న కోటేశ్వరరావు ఇంటికెళ్లి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేశారు. శావల్యాపురంలోని పోలీస్ స్టేషన్‌కి చేరుకుని.. దారిదోపిడీపై ఫిర్యాదు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

పట్టాలెక్కనున్న అమృత్ 2.0

(5వ పేజీ తరువాయి)

నిర్వహిస్తారు. అయా పనులు పూర్తి చేస్తే పురపాలక సంఘాల్లో తాగు, మురుగు నీటి కష్టాలు తీరుతాయి.

చామ్ పద్ధతిలో పనులు

రాష్ట్రంలోనే తొలిసారిగా అమృత్ పథకం 2.0 కింద ప్రగతి పనులను నూతన విధానంలో చేపనున్నారు. రాయితీ హైబ్రీడ్ యాన్యుటీ మోడల్(చామ్) కింద పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానంలోనే టెండర్లు నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో వినియోగించిన పీపీపీ తరహాలోనే చామ్ విధానం కూడా ఉంది. 50 శాతం నిధులు ప్రభుత్వం ఇస్తుంది. 50 శాతం నిధులు కాంట్రాక్టర్ భరించాలి. సదరు సంస్థ ఖర్చు చేసే నిధులను వడ్డీతో కలిపి 40 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రతిపాదించిన పనులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. సదరు సంస్థ టెండరు దాఖలు చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు 15, 16 ఆర్థిక సంఘం నిధులు కూడా ఖర్చు చేస్తారు. మునిసిపాల్టీలు కూడా నిర్ణయించిన నిధులను వినియోగించాల్సి ఉంది.

38,284 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 34,239 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 38,284 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 5,224 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	15200
నెంబరు. 5	10000	14200
273	--	----
341	10000	15700
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15100
షార్క్-1	-----	----
బ్యాడిగి	10500	15300
దేవనూరు డీలక్స్	10000	14500

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	10000	12500
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	15000
నెంబరు. 5	10000	14500
273	----	----
341	10000	16000
సూపర్ 10	11000	14500
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15000
బ్యాడిగి	10000	15200
దేవనూరు డీలక్స్	10500	14600
తాలుకాయలు	5000	8000

భార్యను చంపిన భర్తకు..
జీవిత ఖైదు, రూ.1000 జరిమానా

గుంటూరు(లీగల్), అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): భార్యను గొడ్డలితో నరికి చంపిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1000ల జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.సాయి కల్యాణ చక్రవర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. సంతనూతలపాడు మండలం గురిజేపల్లికి చెందిన నిందితుడు నూతలపాటి వెంకటేశ్వర్లు తన భార్య నూతలపాటి మౌనికపై అనుమానం పెంచుకోవడంతో పాటు..తన తండ్రి వివాహ సమయంలో ఆమె పేరుపై రాసిన సెంటున్నర స్థలం తిరిగి ఇవ్వనన్నందుకు ఈ దారుణానికి ఒడిగట్టాడు. కూలి పనులు చేసుకుంటూ వట్టిచెరుకూరు మండలం సొపాడు ఎస్సీ కాలనీలోని అత్తింటిలోనే వెంకటేశ్వర్లు భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరిద్దరికీ ఇది మూడో వివాహం. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. 2017 జనవరి 9న అత్తమామలు పక్క ఊరికి పొలం పనులకు వెళ్లగా.. వెంకటేశ్వర్లు, మౌనికల మధ్య గొడవ జరిగింది. వెంకటేశ్వర్లు గొడ్డలితో మౌనిక తలపై నరకగా.. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో వెంకటేశ్వర్లు అక్కడి నుంచి పరారయ్యాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు మౌనిక మంచం మీద చనిపోయి ఉండటం చూశారు. మృతురాలి తండ్రి వీరయ్య ఫిర్యాదు మేరకు వట్టిచెరుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అదే నెల 12న నిందితుడుని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు సీఐ జి.రవికుమార్ కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎండీ బర్కత్ అలీ ఖాన్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ఐదేళ్లలో మద్యం మాఫియాకు..
చిరునామాగా రాష్ట్రాన్ని మార్చిన జగన్

● నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్

క్రోసూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని మద్యం మాఫియాకు చిరునామాగా మార్చారని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ విమర్శించారు. శుక్రవారం ఆయన క్రోసూరులో విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం కుట్రలు పుట్టుకొస్తున్నాయని ఆరోపించారు. జగన్ హయాంలో మద్యం మాఫియా రూ.3,500 కోట్లు దోచుకుందన్నారు. లిక్కర్ దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్ కుట్రలు, పన్నాగాలు పన్నుతున్నారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీం పట్నం ఘటనల వెనుక తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు ఉన్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి దెబ్బతీయాలనే దురుద్దేశంతో కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ఫ్యాక్టరీలో తయారైందని ఎద్దేవ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలన్నీ జగన్ గుప్పిట్లోకి వెళ్లి పోయాయని, జే బ్రాండ్స్ పేరుతోనే మద్యం విక్రయాలు జరిగాయని ఆరోపించారు. ప్రజల డబ్బులు దోచుకొని.. ఆరోగ్యాన్ని పాడు చేసిన వ్యక్తి ఇప్పుడు నీతి మాలిన ఆరోపణలు చేయడం దౌర్భాగ్యమన్నారు. మద్యం మాఫియాతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి కూడా త్వరలో జైలు పాలు కాక తప్పదని జోస్యం చెప్పారు.

తాడేపల్లి ప్యాలెస్ నుంచే..
కల్తీ మద్యం కుట్రలు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం కుట్రలు పుట్టుకొస్తున్నాయని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియా రాజ్యంగా మార్చారని, రూ.3,500 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ లిక్కర్ దోపిడి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. సెప్టెంబరులో ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్దనరావు 23న జోగి రమేష్‌ను ఇంటికి పిలిపించుకుని ప్రణాళికలు రచించారని అన్నారు. ఈ ఇద్దరూ సన్నిహిత మిత్రులని, వీళ్ళిద్దరూ కలసి కల్తీ మద్యం వ్యవహారానికి రూపురేఖలు సిద్ధం చేశారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి, కల్తీ మద్యం రాజ్యం సృష్టించారన్నారు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఫార్ములాలు తయారు చేసి కూటమిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ 420 కబుర్లు మానుకోవాలి

● బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు జీవీ సంతాపం

వినుకొండటౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): అబద్ధాలకు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని, వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీని కౌరవుల సభగా మార్చారని, సభను ఎంత అగౌరవంగా మార్చారో ప్రజలు చూశారని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్ వ్యవహార శైలిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు, స్పీకర్‌పై మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించి క్షమాపణలు చెప్పాలన్నారు. అసెంబ్లీని దేవాలయంగా భావించి సభ్యులు గౌరవంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీలో అసత్య ఆరోపణలు ప్రచారం చేసి వైసీపీ స్పీకర్‌పై ఎలా మాట్లాడించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభామర్యాదలను ఉల్లఘించినప్పుడే తెలుగుదేశం సభ్యులంటే నిబద్ధతతకు నిజాయితీకి మారు పేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గూగుల్ సెంటర్‌ను 2019లోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారని, వైసీపీ జగన్ నేడు గూగుల్‌పై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు జీవీ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు


హత్యకేసులో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హనుమంతరావు

వినుకొండటౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఈ నెల 6న మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి, ఆయన వివరాలు వెల్లడించారు. గుంటూరు శివ (49) అనే వ్యక్తిని ఆదే గ్రామానికి చెందిన చింతల శ్రీను, చింతల సుబ్బారావు, వజ్రా వెంకట్రావు కలిసి పంట పొలంలో వరికి నీరు అందేంచే విషయంలో ఘర్షణ పడి హత్య చేసినట్లు తెలిపారు. అందిన సమాచారం మేరకు శ్రీను, సుబ్బారావును వినుకొండలో, వెంకట్రావును ఏనుగుపాలెం గ్రామంలో అరెస్టు చేసినట్లు చెప్పారు. హత్య కేసులో ప్రధాన నిందితుడైన చింతల శ్రీను ఈ కేసు విచారణలో తన భార్యను కూడా హత్య చేసినట్లు తెలిందన్నారు. రెండేళ్ల క్రితం కేసులోని ప్రధాన నిందితుడు చింతల శ్రీను భార్య సుధా గేదెలు మేపుతుండగా అక్రమ సంబంధం నెపంతో.. కర్రతో కొట్టి సమీపంలోని నీటి గుంటలో పడేశాడని తెలిపారు. అప్పటి నుంచి తన భార్యను శివ చంపాడని గ్రామస్తులను నమ్మించి, అప్పటి నుంచి శివపైనే అను మానం ఉన్నట్లు కక్షసాధింపు చర్యలు చేపట్టాడని వివరించారు. శివను హత్య చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కేవలం పది రోజుల వ్యవధిలో కేసును ఛేదించిన సీఐ ప్రభాకర్, ఎస్‌ఐ సత్యనారాయణతో పాటు సిబ్బందిని అభినందిస్తునట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

బస్సు దుర్ఘటన బాధాకరం : ఎంపీ తెన్నేటి

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సజీవ దహనం కావటంపై తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన పుసపాడు వాసి గన్నమనేని ధాత్రి మృతికి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్పీ బి.ఉమామహేశ్వర్
- లోన్, బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు


మాట్లాడుతున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జాతీయ సైబర్ నేరాలు, భద్రతపై అవగాహన కార్యక్రమాలలో భాగంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలోలేదని తెలియని లింక్‌లు క్లిక్ చేసి మోసపోవద్దని తెలిపారు. సైబర్ నేరం జరిగిన గంటలో 1930కి ఫోన్ చేయటం వల్ల ఫలితం ఉంటుందన్నారు. సైబర్ నేరస్థుల భారీన పడకుండా క్లిక్ చేసే ముందు ఆలోచించాలి, షేర్ చేసే ముందు జాగ్రత్తపడాలి, వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచుకోవాలని ఎస్పీ తెలిపారు. యువత బాధ్యతతో మెలిగితేనే సైబర్ నేరగాళ్ళ ఆటకట్టించవచ్చు అన్నారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ పోలీసుశాఖ ప్రథమ కర్తవ్యమని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. అనంతరం విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, సొసైటీ జాయింట్ సెక్రటరి డి.వెంకయ్య చౌదరి, డీఎస్పీ జి.రామాంజనేయులు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీకాంత్, విద్యార్థినులు పాల్గొన్నారు.

కెరియర్ ప్లానింగ్‌పై అవగాహన సదస్సు

బాపట్లరూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో హిందు ఫ్యూచర్ ఇండియా క్లబ్, ఎక్స్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఏపీ అనుసంధానంతో కెరియర్ ఇన్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్స్ టెక్నాలజి అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కెరియర్ ప్రణాళిక ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాదేవి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో వృత్తి విద్య కోర్సులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఆ కోర్సులలో విద్యార్థులు ప్రావీణ్యత సంపాదించుకోవాలని చెప్పారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏపీ ప్రోగ్రామ్ డైరెక్టర్ ధర్మతేజ, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీఎస్ ప్రదీప్ మాట్లాడుతూ డిగ్రీ తర్వాత విద్యార్థులకు మేనేజ్‌మెంట్ రంగంలోను, సైన్స్ అండ్ టెక్నాలజి రంగంలోను విద్యార్థులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముప్పలనేని సేవలు చిరస్మరణీయం : డీఎస్పీ


శేషగిరిరావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు, ముప్పలనేని శ్రీనివాసరావు తదితరులు

బాపట్ల, ,అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి) : బాపట్లలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ముప్పలనేని శేషగిరిరావు సేవలు చిరస్మరణీయమని డీఎస్పీ జి.రామాంజనేయులు అన్నారు. ముప్పలనేని 92వ జయంతిని ఆయన స్మృతి వనంలో శుక్రవారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులతో కలిసి ముప్పలనేని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అన్నిరకాల కళాశాలలను బాపట్లలో స్థాపించి ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యనందించిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, యువనాయకుడు ముప్పలనేని శేష సుమంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇనగంటి గాంధీ, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, జిట్టా శ్రీనివాసరావు, బొట్టు కృష్ణ తదితరులు ఉన్నారు.

26న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం

కర్లపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని కో ఆర్డినేటర్ డాక్టర్ భరత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలంతా ఉపయోగించుకోవాలన్నారు.

లాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు

- పట్టణ సీఐ రాంబాబు

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : లాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ ఆర్.రాంబాబు హెచ్చరించారు. పట్టణంలోని లాడ్జీలను సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేసి బస చేసే వారి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రూమ్‌లను పరిశీలించి అందులో ఉంటున్న వారి ఆధార్ కార్డును, ఇతర పత్రాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. లాడ్జీకి వచ్చే వారి పూర్తి వివరాలు రికార్డులలో భద్రపర్చాలని నిర్వాహకులకు తెలిపారు. పేకాట, వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలకు వేదిక కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి 22 మంది ఎంపిక

బాపట్ల, అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 22వ ఆంధ్రా బెటాలియన్ తెనాలి డివిజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుగు పందాలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి 13 మంది బాలురు, 9 మంది బాలికలను ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ ఆధ్వర్యంలో తెనాలి డివిజన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఉదయ్‌కుమార్ వారి బృందంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్‌సీసీ వలన భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రాజ్‌కిరణ్, ఎన్‌సీసీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంకేతిక సిబ్బందికి శిక్షణ



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న విస్తరణా శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డి.వెంకట్రావు

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి కమిషనర్, పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు బాపట్ల విస్తరణా శిక్షణా కేంద్రంలో సాంకేతిక సిబ్బందికి శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. జీఐఎస్ బేస్డ్ ప్లానింగ్ యూజింగ్ ఏక్‌ధార్ ఫోర్టల్ ఎట్ జీపీ లెవల్ అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి విస్తరణా శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ డి.వెంకట్రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26జిల్లాల్లో 1200 మంది సాంకేతిక సిబ్బందికి ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ఆధారంగా ప్రణాళిక పద్ధతులను నేర్చుకొని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.నరేంద్రబాబు, కె.స్వరూపరాణి, జెవి.సునీల్, ఎన్ఐఆర్‌డి ప్రతినిధులు పాల్గొని శిక్షణనిచ్చారు.

సమస్యకు పదిరోజుల్లో పరిష్కారం చూపుతాం : కమిషనర్

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల కారణంగా నీటమునిగిన జగనన్న కాలనీలను కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్యాడిసన్ పేట కాలనీలో గృహాల చుట్టూ నిలిచిన వర్షపు నీరు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వారితో మాట్లాడి పదిరోజుల్లో సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్
- పీజీఆర్ఎస్‌కు హాజరుకాని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం


విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, జేసీ భావన వశిష్ట

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ప్రతినెల 4వ శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారవేదికకు జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుంచి విభిన్న ప్రతిభావంతులు, గిరిజనులు హాజరై అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి కొన్నిశాఖల జిల్లా అధికారులు హాజరు కాకపోవటంతో గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమశాఖాధికారిణిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేసీ భావన వశిష్ఠ, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, డీపీవో ప్రభాకరరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, సీపీవో ఎ.షాలెంరాజు, ఐసీడీఎస్ పీడీ రాధామాధవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులు, రోడ్లు, వాగులు, వంకలు వంటి అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులందరూ సమన్వయంతో పని చేసి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు, చెరువులు, వాగులు, వంకలు దెబ్బతిన్న వాటిని పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, జలవనరులశాఖాధికారులు పరిశీలించి సమన్వయంతో పనులు చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా కొన్నిచోట్ల రోడ్లు, చెరువుకట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని ముందుగానే గుర్తించి అక్కడ సిబ్బందిని నియమించాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయాధికారులు వారి పరిధిలో ఉన్న రైతులతో మాట్లాడి పొలాలలో నిలిచిన నీటిని తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్ని ఎకరాలలో పంటలు పెట్టారో, ఎన్ని ఎకరాలు దెబ్బతిన్నాయో వివరాలు సేకరించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు పర్యటించాలన్నారు.

● జిల్లాలో క్వారీలలో పనిచేసే కూలీలను గుర్తించి వారిని పనులకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని మైన్స్ ఏడీని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి డీఆర్‌వోను కమాండింగ్ కంట్రోల్‌లో 3 షిఫ్ట్‌లుగా డ్యూటీలు నిర్వహించేలా ఆదేశాలివ్వాలన్నారు. నలుగురు మున్సిపల్ కమిషనర్‌లు, 25మంది ఎంపీడీవోలు ప్రతిరోజు వారి పరిధిలో పర్యటించి చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో జి.గంగాధర్‌గౌడ్, బాపట్ల, రేపల్లె ,చీరాల ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

ప్రతి బిడ్డకు టీకా వేసి పోలియోను అంతం చేయండి

ప్రతి బిడ్డకు టీకా వేయండి.... పోలియోను అంతం చేయండి అని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్యసిబ్బందితో కలిసి బ్యానర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో వ్యాక్సిన్ వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని ప్రతి సచివాలయం పరిధిలో నెలలో 8 వ్యాక్సినేషన్ సైట్లు ఏర్పాటు చేయటమైనదని ఆ సైట్లులో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పుట్టిన వెంటనే ఒక మోతాదు, ఒకటిన్నర నెల, రెండున్నర నెల, మూడున్నర నెలలోను, 16 నెలలు నిండిన తర్వాత ఒక మోతాదు, 5 సంవత్సరాలకు ఒక మోతాదు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ పద్మావతి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ వి.సోములనాయక్, ఎన్టీఆర్ వైద్య సేవా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

శ్రీ లింగోద్భవస్వామి దేవస్థానంలో కార్తీకమాసోత్సవాలు


శ్రీలింగోద్భవస్వామి

పిట్టలవానిపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీలింగోద్భవస్వామి దేవస్థానంలో ప్రారంభమైన కార్తీకమాస మహోత్సవాలు నవంబరు 20వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయని త్రిముఖ దేవాలయానికి చెందిన కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పరిమి రామకృష్ణసాయిబాబు శుక్రవారం తెలిపారు. ప్రతినిత్యం స్వామివారికి పంచామృతాభిషేకాలు, పార్వతి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహిస్తున్నటుట అర్చకస్వాములు దండిభట్ల సాంబమూర్తి, దండిభట్ల శ్రీనివాసశాస్త్రి పేర్కొన్నారు. మండలంలోని మంతెనవారిపాలెంలో ఉన్న శ్రీగంగాపర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజుల నుంచి ఆలయ అర్చకులు స్వామి వారికి ఉదయం, సాయంత్రం లకున్యాసపూర్వకరుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ నాగేంద్రస్వామి దేవాలయంలో విశేష పూజలు

కర్లపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లమోతువారిపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీనాగేంద్రస్వామి దేవాలయంలో శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో రుద్రహోమం, పలు అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. నాగయ్య దంపతులు హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా వెంకటేశ్వరరావు


వెంకటేశ్వరరావు

పిట్టలవానిపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవోగా కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఆయన డిప్యూటీ ఎంపీడీవో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

భగవద్గీత శ్లోకపఠన పోటీలను జయప్రదం చేయాలి

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : తిరుమల-తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మప్రచారపరిషత్ ఉమ్మడి గుంటూరు శాఖ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ.అమ్ముడు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం దర్శిపెదమస్తాన్ నగర్‌లోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ నవంబరు 30వ తేదీన ఉదయం 9గంటలకు వేణుగోపాలస్వామి దేవాలయంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9989023329 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వర్ల అంజిస్వామి, శ్రీనివాసులు శ్రీనివాసు, రాయపూడి అంకమ్మచౌదరి, ఎం.సూరిబాబు, ఆవుల వెంకటేశ్వర్లు, కొత్తా హరిబాబు, జంజనం హేమ శంకరరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలి : గోగన

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని భావపురి దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, జనసేన నాయకులు గోగన ఆదిశేషు శుక్రవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను వినతిపత్రంలో కోరారు. మున్సిపాలిటి షాపింగ్ కాంప్లెక్స్‌లో 5 శాతం దివ్యాంగులకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కె.వెంకటరెడ్డి, కె.శ్రీనివాసరావు ఉన్నారు.

వర్షంతో రహదారులు జలమయం

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : వర్షంతో శుక్రవారం రహదారులు జలమయం అయ్యాయి. మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో ప్రధాన రహదారితో పాటు పీహెచ్‌సీ, యూనియన్ బ్యాంకులకు వెళ్లే రోడ్లన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. ఆయా రహదారులపై వెళ్లేందుకు ప్రయాణికులు, వాహనదారులు నానా ఇబ్బందులకు గురయ్యారు. పంచాయితీ అధికారులు స్పందించి రోడ్లపై వర్షపు నీటిని కాల్వల్లోకి మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.


వెల్లటూరులో జలమయమైన రహదారి


పొలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు

వర్షంతో లోతట్టు ప్రాంతాలు మునక

- పరిశీలించిన రెవెన్యూ, వ్యవసాయశాఖాధికారులు

రేపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : తీరప్రాంతంలో భారీగా వర్షం పడటంతో లోతట్టు పొలాలు నీట మునిగాయని వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ, రెవెన్యూశాఖాధికారులు రైతులకు సూచనలు చేశారు. మండలంలోని పోటుమెరక, శింగుపాలెం, బడే కాలువ దగ్గర ఉన్న పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఏవో మహేష్ బాబు మాట్లాడుతూ వర్షం అధికంగా కురిసిన పంట పొలాల్లో నీరు బయటకు వెళ్ళిపోతున్నాయని, కాల్వలు, డ్రెయిన్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. రైతులు పంట పొలాల్లో నీరు తగ్గటంతో యూరియా, పొటాష్‌ను కలిపి పాముపొడ, తెగుళ్ళు రాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వరిపైరును పరిశీలించిన శాస్త్రవేత్తలు


చెరుకుపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బలుసులపాలెం, ఆరుంబాక గ్రామాలలో శుక్రవారం బాపట్ల వ్యవసాయ పరిశోధనాసంస్థ శాస్త్రవేత్తలు పంట పొలాలలో వరిపైరును పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పంటలకు చీడపీడలు ఎక్కువగా ఉంటాయని, వాటిని జాగ్రత్తగా పరిశీలించి తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి.హరిత, కె.అచ్యుతరాజు, మండల వ్యవసాయ శాఖాధికారులు ఎండీ ఫారూఖ్, ఏఈవో రామకృష్ణ, వీఏఏ ద్రాక్షాయని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వర్షాలకు 178 ఎకరాల్లో వరి పంటకు నష్టం : ఏవో

కొల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల వల్ల 178 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు అన్నారు. కొల్లూరు, క్రాప తదితర గ్రామాల్లో నీట మునిగిన, నేలవాలిన వరి పైర్లను శుక్రవారం ఏవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి పంటలో నిల్వ ఉన్న నీటిని కాల్వల ద్వారా బయటకు పంపించుకోవాలని రైతులకు సూచించారు. వివిధ దశలో ఉన్న వరి పైరు వర్షం బారిన పడి ముంపునకు గురైతే నీరు బయటకు వెళ్లిన అనంతరం ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌ను వేసుకోవాలన్నారు. పరిశీలనలో ఏఈవో, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమంలో పార్టీలకు అతీతంగా పాల్గొనాలి

- మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి


పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తదితరులు

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ కళాశాలల నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలని, ప్రైవేట్‌పరం చేయటం దుర్మార్గమని ఈనెల 28న వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రజా ఉద్యమం ర్యాలీకి పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. ఈ విషయమై శుక్రవారం వైసీపీ కార్యాలయంలో పార్టీశ్రేణులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయాలనుకోవటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, ఎం.ఏడుకొండలురెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, అవినాష్ నాయుడు, జోగిరాజా, చల్లా రామయ్య, పిన్నిబోయిన ప్రసాద్, వెంకట్రావు, ప్రకాష్, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, జీఏ మణిభూషణ్, గొర్రెముచ్చు పుష్పరాజ్యం, పెరికల జోసఫ్, సముద్రాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ ఏకతా ర్యాలీని జయప్రదం చేయాలి

శ్రీ ఛత్రపతి శివాజీ స్మారక సేవాసమితి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 31వ తేదిన నిర్వహించే భారత్ ఏకతా ర్యాలీని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ విషయమై శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతికి ఆహ్వానపత్రం అందజేసి ర్యాలీలో పాల్గొనాలని కోరారు. పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని జాతీయ సమైక్యతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవీఎల్ మోహన్‌గౌడ్, ఎస్‌బీఎస్‌జి తిలక్ ఉన్నారు.


వేమూరు జేబీ పాఠశాల నిర్మాణ పనులపై వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆనందబాబు

తల్లిదండ్రుల ఫిర్యాదుకు స్పందించిన ఎమ్మెల్యే

- 2022లో ప్రారంభించిన పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్న
- వారంలోగా పూర్తి చేయాలని ఆనందబాబు ఆదేశం

వేమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రం వేమూరులోని మండల ప్రాథమిక జేబీ పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతినడంతో 2022లో నాటి ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ద్వారా రూ.11 లక్షల నిధులను కేటాయించి పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. 2024 ప్రారంభానికి నిర్మాణం పనులు పూర్తి చేసి కిటికిలు ఏర్పాటు, రంగులు వేయించడం పనులను నిలిపివేశారు. దీంతో కొత్త భవనంలో పాఠశాల ఏర్పాటుకు ఆటంకం ఏర్పడింది. తల్లిదండ్రులు ఈ విషయాన్ని టీడీపీ నేత జొన్నలగడ్డ విజయబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఎమ్మెల్యే ఆనందబాబుతో సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని శుక్రవారం సందర్శించారు. నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభించడానికి సమస్య ఏమిటని ఎంఈవో వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు సుందర్‌కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కిటికిలు నిర్మాణం, రంగులు వేయించేందుకు నిధులు విడుదల కానీ పరిస్థితుల్లో ఆ పనులు నిలిచిపోయాయని అందువల్ల నూతన భవనంలోకి పాఠశాలను బదిలీ చేయడం ఆలస్యం అవుతుందని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఏది ఏమైనప్పటికీ వారంలోగా కిటికీలు నిర్మాణంతో పాటు రంగులు వేయించే పనిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబరు నెలలో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు, టీడీపీ నేత విజయబాబుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీలోనే రైతులకు రాయితీ పథకాలు

వేమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో రైతులకు అనేక రాయితీ పథకాలను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెరవలిపాలెం గ్రామానికి చెందిన శ్రీసుందరమ్మ తల్లి సిహెచ్ గ్రూపునకు రాయితీపై విడుదల చేసిన డ్రోన్ పరికరాన్ని ఆనందబాబు గ్రూపు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.9.80 లక్షల విలువ కలిగిన డ్రోన్‌కు ప్రభుత్వం రూ.7.80 లక్షలు రాయితీ ఇవ్వడంతో పాటు మిగతా రెండు లక్షలు బ్యాంకు ద్వారా తక్కువ రుణంతో అందజేయడం విశేషమన్నారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏవో ప్రేమ్‌సాగర్, పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, పెరవలి సొసైటీ అధ్యక్షుడు నాగయ్య, టీడీపీ నాయకులు కంచి సీతారామయ్య, దాసరి చిన్న, బండారు సూరిబాబు, దాది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

అమృతలూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఇంటూరు గ్రామానికి చెందిన కట్టుపల్లి ఏలిమ్మ, కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన కూరేటి శివపార్వతి అనారోగ్య కారణాలతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో వైద్యానికి అయిన ఖర్చులను అందించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేశారు. ఏలిమ్మకు రూ.2.50 లక్షలు, శివపార్వతికి రూ.1.25 లక్షలు మంజూరు కావడంతో ఆయా చెక్కులను కుటుంబ సభ్యులకు గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే ఆనందబాబుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప దేవాలయంలో అన్నదానం ప్రారంభం

రేపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : హరిహరసుతుడు అయ్యప్పస్వామి పూజిస్తే ఆ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఇసుకపల్లిలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే.తాతినేనికృష్ణప్రసాద్ నిర్మించిన అయ్యప్పదేవాలయంలో కమిటీ సభ్యులైన తలశిల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్పభక్తులకు అన్నప్రసాదాన్ని అందించటం అభినందనీయమన్నారు. శుక్రవారం నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని, మాలధరించిన అయ్యప్పలు, శివస్వాములు, భవానీలు, అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ చిన్నబాబు, గురుస్వాములు ఆలపాటి రామకృష్ణ, సత్యనారాయణ గురుస్వామి, వేజళ్ళ కృష్ణమోహన్, గుర్రం మురహరిరావు తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సోదరుడు అనగానిశివప్రసాద్

తృటిలో తప్పిన ప్రమాదం

చెరుకుపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుళ్ళపల్లిలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తృటిలో ప్రమాదం తప్పింది. రేపల్లె వెళ్తున్న టాటా ఇండిగో కారు రోడ్డుకు అడ్డంగా కుక్కపిల్లరావడంతో బ్రేక్‌వెయ్యడంతో వెనుకే వస్తున్న మరో కారు కూడా ఆపారు. అయితే ఆ కారు వెనుక అతివేగంగా వచ్చిన కోడిగుడ్ల ఆటో కారును ఢీకొట్టడంతో ముందున్న టాటాఇండిగో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మధ్యలో ఉన్న కారు బాగా దెబ్బతింది. రెండు కార్లలో పది మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

సస్యరక్షణే..పంటకు శ్రీరామరక్ష

● పొలాల్లో నిలిచిన వర్షపు నీరు ● రైతులకు జాగ్రత్తలు సూచిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



జేడీ అయితా నాగేశ్వరరావు



కొల్లూరులో వర్షపునీటిలో నానుతున్న వరి పంట(ఫైల్‌ఫొటో)

గుంటూరు సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు రైతులు పంటల రక్షణకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అల్పపీడనం వల్ల కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ పంటల్లో సూచించిన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పొలం నుంచి మురుగు నీటిని తొలగించాలన్నారు. రాబోవు రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. వరి పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుందని చెప్పారు. నష్టం చాలా వరకు తగ్గుతుందన్నారు.

● దుబ్బు చేసే దశలో ఉన్న పంటలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. నివారణకు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని చెప్పారు. నత్రజని ఎరువును మోతాదుకు మించి ఉపయోగించకూడదని, రెండవ దఫా ఎరువును వేసుకోవడం వాయిదా వేసుకోవాలని తెలిపారు.

● కాండం కుళ్లు రావడానికి కూడా అవకాశం ఎక్కువగా ఉందన్నారు. నివారణకు 2.5గ్రాముల కార్బెండజిమ్, మ్యాంకోజెబ్ శిలీంధ్ర నాశక మందును లేదా మి.లీ వాలిడామైసిన్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

● అగ్గి తెగులును గమనించినట్లయితే 0.6 గ్రాముల ట్రై సైక్లోజోల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు.

● పత్తి పంటలో ప్రస్తుతం వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా పంటకు మొక్కల మొదళ్లలో 7-10 సెం.మీ పాదులు తీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలని సూచించారు.

● ముంపునకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రాముల యూరియా లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.

● పిండి నల్లి రావడానికి అవకాశం ఎక్కువగా ఉందని, ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా రెండు మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారణకు 3 గ్రా. కాపర్ - ఆక్సీక్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులుని నివారణకు 2.5 గ్రాముల కార్బెండజిమ్, మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటిలో కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.

● మినుము పొలములో మురుగు నీరు ఎప్పటికప్పుడు తీసివేయాలని, వర్షం ఆగిన తరువాత లేత పైరులో సాయంత్రం వేళలో ఒక ఎకరానికి 15 కేజీల యురియా, 10 కేజీ ల పొటాష్ వేయాలన్నారు. జింక్, ఇనుము లోపాలు (ముఖ్యంగా నల్ల నేలల్లో) అధిక వర్షాల కారణంగా సంభవించే అవకాశం ఉందన్నారు. వర్షాలు ఆగిపోయిన తరువాత సూక్ష్మ పోషకాలను అందించాలన్నారు. పెసర పంట పొలంలో ఉన్న మురుగు నీరు ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. వర్షం ఆగిన తర్వాత లేత పైరులో సాయంత్రం వేళలో ఎకరానికి 15 కేజీల యురియా, 10 కేజీల పొటాష్ వేయాలని పేర్కొన్నారు. రాత్రి ఉష్ణోగ్రత తగ్గి మంచు పడడం వల్ల పెసరలో బూడిద తెగులు ఆశించవచ్చని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీని నివారణకు హెక్సాకొనజోల్ 2.మి.లీలు లేదా ప్రోపికొనజోల్ మి.లీ లేదా కార్బడిజం గ్రాము.. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు.

కమ్యూనిస్ట్ దిగ్గజం స్టాలిన్‌బాబు ఇక లేరు!

● ఆల్ ఇండియా ఎల్‌ఐసీ ఏజంట్స్ అసోసియేషన్ సెక్రటరీగా సేవలు
● సీపీఐ నేత చండ్ర రాజేశ్వరరావుతో సన్నిహిత సంబంధాలు
● నారాయణ, ముప్పాళ్ల ఆయన శిష్య బృందమే
● నేడు గుంటూరులో అంత్యక్రియలు



స్టాలిన్‌బాబుకు నివాళులర్పిస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, జంగాల అజయ్‌కుమార్, విషణ్ణ వదనంలో కుటుంబ సభ్యులు



బొప్పూడి స్టాలిన్‌బాబు (ఫైల్ ఫొటో)

గుంటూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, ఆల్ ఇండియా ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ పూర్వ కార్యదర్శి బొప్పూడి స్టాలిన్ బాబు(83) శుక్రవారం తుదిశ్వాస విడిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శ్యామలా నగర్‌లోని నివాసంలో కన్నుమూశారు. ఆయన తండ్రి బొప్పూడి కోటయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. గుంటూరు ఏసీ కళాశాలలో బీఏ చదివిన స్టాలిన్ బాబు విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు సిద్ధాంతలపై మక్కువ చూపారు. సీపీఐ అనుబంధ విభాగం ఏఐఎస్ఎఫ్‌లో స్టాలిన్‌బాబు చురుకైన పాత్ర పోషించారు. సీపీఐ అగ్రనేత చండ్ర రాజేశ్వరరావుతో ఆయనకు ఎంతో గొప్ప అనుబంధం ఉంది. కమ్యూనిస్టు నేతలు కామ్రేడ్ ఎస్ఏ డాంగే, మినాజ్ కర్, పెరవలి కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, నారాయణకు ఆయన అత్యంత సన్నిహితులుగా వ్యవహరించారు. 1970లో గుంటూరులో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ మహాసభలను నిర్వహించడంలో చురుకైన పాత్ర పోషించారు. అలాగే విజయవాడలో జరిగిన సీపీఐ జాతీయ 10వ మహాసభలకి జనసేవాదళ్ రాష్ట్ర ఉప కమాండర్‌గా వ్యవహరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో జైలు పాలవడమే కాకుండా.. పోలీసు లాఠీ దెబ్బలకు ప్రాణాలకు తెగించి మరీ ఆయన పోరాడారు. యువజన విద్యార్థి ఉద్యమాలకు వేగు చుక్కగా ఉండి వేలాది మంది విద్యావంతులైన యువకులను ఆకర్షించి సీపీఐ కార్యకర్తలుగా తీర్చిదిద్దడంలో స్టాలిన్‌బాబు కీలక పాత్ర పోషించారు. నాటి సీపీఐ అగ్ర నాయకులు కనపర్తి నాగయ్య, వల్లూరు గంగాధర్, మల్లయ్య లింగం, వేములపల్లి శ్రీకృష్ణ తదితర నేతలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. ప్రస్తుత సీపీఐ జాతీయ నాయకులు కె.నారాయణ, రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు ఈయన శిష్య బృందమే. 1968లో స్టాలిన్‌బాబుకు కొడాలి మరుద్వతితో వివాహం జరిగింది. ఆమె శ్రీవేంకటేశ్వర బాల కుటీర్ అనుబంధ సంస్థ చేతన చారిటబుల్ ట్రస్ట్ కార్య నిర్వహకురాలిగా వ్యవహరిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు మధుభారతి, కవిత. స్టాలిన్ బాబు మరణానంతరం నేత్రాలను శంకర నేత్రాలయకు దానం చేశారు. ఆయన మృతికి సీపీఐ సీనియర్ నేత నారాయణ, జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు కె.రామకృష్ణ, జి.ఈశ్వరయ్య సంతాపం తెలిపారు. గుంటూరులోని నివాసంలో ఆయన మృతదేహానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జంగాల అజయ్‌కుమార్, అకిటి అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు నివాళులర్పించారు.

నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు

కమ్యూనిస్టు నేత స్టాలిన్‌బాబు అంత్యక్రియలు శనివారం స్తంభాల గరువులోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. శ్యామలానగర్ 7వ లైనులోని స్వగృహం నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు మధ్య అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

అంబేడ్కర్ చైర్‌ను సందర్శించిన ఎక్స్‌పర్ట్ కమిటీ

ఏఎన్‌యూ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్‌ను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫౌండేషన్ న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఎక్స్‌పర్ట్ కమిటీ శుక్రవారం సందర్శించింది. డైక్ సెంటర్‌కు చెందిన డాక్టర్ బీకే పాండే అంబేడ్కర్ చైర్ విభాగాన్ని పరిశీలించారు. ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎవల్యూషన్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమంలో గడిచిన ఐదేళ్లలో అంబేడ్కర్ చైర్ చేపట్టిన కార్యక్రమాలు, పబ్లికేషన్స్, పీహెచ్‌డీలు, సామాజిక కార్యక్రమాలు, సాధించిన అవార్డులను ప్రొఫెసర్ అశోక్‌కుమార్ వివరించారు. అలాగే అంబేడ్కర్ చైర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులతో పాటు నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. తద్వారా విభాగం పరిపూర్ణంగా కార్యక్రమాలు చేసే వీలు ఉంటుందని పాండే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పరిశోధకులతో పాండే మాట్లాడారు. పరిశోధనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశోధనల ద్వారా సమా జానికి ఇచ్చే సందేశాలను ఆయన వారికి తెలియజేశారు. అంబేడ్కర్ చైర్ పనితీరును ఆయన అభినందించారు. అనంతరం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లను మర్యాద పూర్వకంగా కలిశారు. అంబేడ్కర్ చైర్ అభివృద్ధికి ఫౌండేషన్‌మరిన్ని నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్, అబ్రహం, వేస్లీ, పరిశోధకులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటి మట్టం శుక్రవారం నాటికి 587.10 అడుగులు ఉంది. ఇది 305.56 టీఎంసీ లకు సమానం. కుడి కాలువ ద్వారా 4,050, ఎడమ కాలువ ద్వారా 6,097, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,901, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎ ల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 46,748 క్యూసెక్కుల నీటిని దిగువ కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 46,748 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

1.0701 ఎం.యూ విద్యుత్ ఉత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ ప్రాజెక్టులో 2 యూనిట్లు ద్వారా గురువారం అర్ధ రా త్రి 12 గంటల వరకు 1.0701 ఎం.యూ విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు ఎ స్ఈ వెంకటరమణ, ఈఈలు చెప్పారు. ప్రాజెక్ట్‌కు చెందిన 20 రేడియల్ క్రస్ట్‌గేట్లకు గాను 2 గేట్లను మీటరు మేర ఎత్తి 8,468, టెయిల్ రేస్ చానల్ ద్వారా 8,704, మొత్తంగా 21,406 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడు దల చేస్తున్నారు. ఎగువున సాగర్, ఎత్తిపోతల , హాలియా వాగుల నుంచి 33,292 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 75.50 మీటర్ల మేర నీరు ఉండగా, ఇది 7.080 టీఎంసీలకు సమానమని చెప్పారు.



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

డెల్టా కాలువలకు 511 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుండి 52,889 క్యూసెక్కుల వరద నీరు శుక్రవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 11.5 అడుగుల నీటిమట్టం కొనసాగుతుం డగా దిగువకు 52,378 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 511 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, పశ్చిమ డెల్టాకు, గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు.

ప్రాథమిక ఆర్థిక సూత్రాలే సుస్థిర స్వేచ్ఛకు పునాది

● ఆర్థిక శాస్త్రవేత్త పట్నాయక్



ఆచార్య పట్నాయక్

గుంటూరు విద్య అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ఐదు ప్రాథమిక సూత్రాలు. అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం, సామాజిక భద్రత, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఆచార్య ప్రభాస్ పట్నాయక్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో ఫ్రీడమ్ ఇన్ ది ఏజ్ గ్లోబలైజేషన్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మందగమనం దిశగా వెళ్తున్నాయని పేర్కొన్నారు. సంక్షోభం అంటే కేవలం ఆర్థిక క్షీణత కాదని, అది ప్రస్తుత వ్యవస్థను ప్రశ్నించే, మార్పును కోరుకునే దశ అని వివరించారు. గ్లోబలైజేషన్ ప్రభావంలో వ్యక్తిగత స్వేచ్ఛ క్షీణిస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జ్ఞానం పంచుకున్నప్పుడే పెరుగుతుందని, ఒకరితో ఒకరు నేర్చుకోవడం, పరస్పర మేధో మార్పిడి సమాజ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

● ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

పెదకాకాని, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ట్రావెల్ సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నన్నపనేని శివాజీ, ముజఫర్ అహ్మద్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఒడిశాలో కేవలం 43 సీటింగ్ కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిషన్ తీసుకొని స్లీపర్ కోచ్‌గా మార్చి అక్రమాలకు పాల్పడిన కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన 19 మంది ప్రయాణికుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఆర్టీసీ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహనాల చట్టంలో సవరణలు చేసి ముంచేశారని విమర్శించారు. రాజకీయ నాయకుల బినామీ పేర్లతో నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రమాదానికి గురైన కావేరి ట్రావెల్స్ బస్సు డిజైన్‌లో తప్పులు ఉన్నాయని.. బస్సు పెండింగ్ చలానాలు రూ.23,120 పెండింగ్ ఉన్నట్లు అధికారులు తెలియజేయడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీని బలోపేతం చేసి ప్రజలకి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

ఏఐ రాకతో నాలుగో పారిశ్రామిక విప్లవం

● మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాజీవ్‌కుమార్, ప్రొఫెసర్ మధుమూర్తి, ఎమ్మెల్సీ ఆలపాటి

గుంటూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ల రాకతో మూడో పారిశ్రామిక విప్లవం మొదలవగా, కృత్రిమ మేధ(ఏఐ) రాకతో నాలుగో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా విశదలలోని ఎన్.ఆర్.ఐ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన సాంకేతిక సదస్సుకు రాజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంకేతికతలో నూతన ఒరవడులు, పరిశ్రమలకు విద్యార్థుల సన్నద్ధత అంశంపై ఆయన కీలకోప న్యాసం చేశారు. ముప్పై ఏళ్లకు పైగా మైక్రోసాఫ్ట్‌లో పని చేస్తున్నానని, బిల్ గేట్స్, స్టీవ్ బామర్, సత్య నాదెళ్ల వంటి ప్రముఖ సీఈవోలతో కలిసి పని చేశానని చెప్పారు. ఆర్థికాభివృద్ధి, జీడీపీ వృద్ధిలో కృత్రిమ మేధ కీలకంగా ఉంటోందన్నారు. కృత్రిమ మేధ ఎవరిని రీప్లేస్ చేయలేదు కానీ ఎవరికైనా సహాయకారిగా ఉంటుందన్నారు. అపజయం పాలైనప్పుడు చేతులెత్తేయడం కాకుండా మళ్లీ ప్రయత్నించి గెలవడం ముఖ్యమని విద్యార్థులను చైతన్య పరిచారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ మదుమూర్తి, ఎన్ఆర్ఐ విద్యా సంస్థల చైర్మన్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి

● సీసీఐ మేనేజర్ రాజేంద్ర షా

గుంటూరు సిటీ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జనరల్ మేనేజర్ రాజేంద్ర షా కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26లో పత్తిపంటకు సీసీఐ మద్దతు ధర పొందాలంటే.. కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌లో నమోదు కావాలన్నారు. ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్న రైతులు మొబైల్ ఫోన్ నంబరుకు వచ్చే ఓటీపీ ద్వారా లాగిన్ కావాలన్నారు. మద్దతు ధరకు విక్రయానికి యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని చించారు.

ఏఎన్‌యూ ఇంజనీరింగ్ కళాశాల..

వర్క్‌షాపు ల్యాబ్‌లో చోరీ



ఏఎన్‌యూ ముఖద్వారం

ఏఎన్‌యూ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వర్క్‌షాపులోని ఈఈఈ విభాగం ల్యాబ్‌లో చోరీ జరిగింది. చోరీ చేయాలనే ముందుస్తు ప్రణాళికతో కొందరు వర్క్‌షాపు తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించారు. అక్కడ సుమారు 30 పైగా బల్లల కింద ఉన్న కాపర్ వైర్లు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. అలాగే మెకానికల్ వర్క్ షాపులోని రెంచీలు, బోల్ట్‌లు కూడా ఎత్తుకెళ్లినట్లు సమాచారం. విశ్వవిద్యాలయం తాత్కాలిక రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం ల్యాబ్‌ను పరిశీలించారు. పెదకాకాని పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు వర్సిటీకి చేరుకుని ల్యాబ్‌ను పరిశీలించారు. అక్కడ పనిచేసే టెక్నీషియన్లు, అటెండర్లు, స్వీపర్లను విచారించారు. గతంలో ఇంజనీరింగ్ కళాశాల భవనాల కిటికీలకు అమర్చిన ఫ్రేమ్‌లను దొంగిలించారు. చోరీలు భద్రత వ్యవస్థ పటిష్టతను తేటతెల్లం చేస్తున్నాయి.

ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య ఘర్షణ

వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని కొందరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఒకరి మీద ఒకరు దాడి చేసుకున్నారు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న వర్సిటీ అధికారులు విచారణకు ఆదేశించారు. ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు డాక్టర్ లావణ్యతో కమిటీని నియమించారు. నివేదిక ఆధారంగా ఘర్షణ పడిన విద్యార్థులపై చర్యలు తీసుకోనున్నారు.

పంచారామాలకు..

ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

● కార్తీక మాసం టూర్ ప్యాకేజీలు
● ప్రతి శని, ఆదివారం బయల్దేరేలా ప్రణాళికలు

గుంటూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ప్రారంభంతో శివ భక్తుల కోసం ఆర్టీసీ పంచారామాలకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. పంచారామాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలో ఒక రోజులోనే దర్శించుకునేలా టూర్ ప్యాకేజీ సిద్ధం చేసినట్లు గుంటూరు-1 డిపో మేనేజర్లు రామకృష్ణ, 2 డిపో మేనేజర్ సీహెచ్ సునీత తెలిపారు. గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండు నుంచి ప్రతి శని, ఆదివారం రాత్రి 9.15 గంటలకు బయల్దేరేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. అంతేగాక 35 మంది యాత్రికులు ఉన్నట్లయితే వారు ఉన్న ప్రాంతానికే బస్సు వచ్చి ఎక్కించుకునేలా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రాత్రి గుంటూరు బస్టాండ్ నుంచి బయల్దేరి ఉదయం సామర్లకోట, ద్రాక్షా రామం, పాలకొల్లు, భీమవరం నుంచి చివరగా అమరావతి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని రాత్రి 9 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు బస్సు చేరుతుందని తెలిపారు.

త్రిశైవ క్షేత్రాలకు స్పెషల్ సర్వీసులు...

అలానే త్రిశైవ క్షేత్రాలైనా యాగంటి, మహానంది, శ్రీశైలం పుణ్యక్షేత్రాలకు కూడా సర్వీసును ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు గుంటూరు -2 డిపో 73828 97115, గుంటూరు-1 కు 73828 89830 కు సంప్రదించవచ్చని కోరారు.


పంచారామాల చార్జీల వివరాలు

ఎక్స్‌ప్రెస్ - రూ. 870
అల్ట్రా డీలక్స్ - రూ.1,130
సూపర్ లగ్జరీ - రూ.1,180

త్రి శైవ దర్శన చార్జీలు

ఎక్స్‌ప్రెస్ - రూ.1080
అల్ట్రా డీలక్స్ - రూ.1,380
సూపర్ లగ్జరీ - రూ.1,440

బీజేపీ మీడియా రాష్ట్ర ప్రతినిధిగా రామకృష్ణ



తాడువాయి రామకృష్ణ

గుంటూరు(తూర్పు), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా తాడువాయి రామకృష్ణ నియమితులైయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. కీలక బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావుకు రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎండ.. వాన

(5వ పేజీ తరువాయి)

జలమయమయ్యాయి. గురువారం వరకు పడిన వర్షంతో ఎక్కడికక్కడ పొలాలు నీటితో నిండిపోయాయి. పల్నాడు జిల్లా పరిధిలో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. పల్నాడులో అధిక వర్షాలు పత్తి, మిర్చి రైతులను దారుణంగా దెబ్బతీశాయి. డెల్టాలో వరి రైతుల వెన్ను విరిచాయి. గురువారం పడిపోయిన విస్తీర్ణం కంటే రెట్టింపు చేలు నేలవాలాయి. ముసురు పట్టి ఉండటంతో కంకులు కూడా తాలుగా మారిపోతాయని రైతులు తెలిపారు. నేలవాలిన చేలల్లో ఎకరాకు రెండు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడిలో నష్టం ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు. పడిపోయిన వరిని పైకిలేపి కట్టించేందుకు ప్రయాస పడుతున్నారు. అల్పపీడనం బలహీనపడినా, వాతావ రణంలో మార్పులు లేకపోవడంతో నిజాంపట్నం హార్బర్‌లో శుక్రవారం కూడా మూడో నెంబరు ప్రమాద హెచ్చరికను కొన సాగించారు. వాతావరణ శాఖ నుంచి సమాచారం వచ్చేవరకు అదే కొనసాగుతుందని పోర్టు అధికారులు చెప్పారు. అయితే సముద్రంలో వేటపై ఆంక్షలు ఇంకా సడలించలేదని, ఎవరూ సముద్రంలోకి వెళ్లటానికి వీలులేదని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు కుదేలవగా ఈ నెల 27 నుంచి మళ్లీ భారీ వర్షాల హెచ్చరికలు వాతావరణ శాఖ చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు అప్రమత్తం..

వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో పల్నాడు జిల్లా పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే మండల కేంద్రాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయగా వాటిని కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా శుక్రవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశాలు ఉన్నందున ప్రజలు అటు వైపు వెళ్లరాదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా పిల్లేరు, పొటేళ్ల వాగు పరివాహక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. కృష్ణానదీ పరివాహక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల వీఆర్‌ఏలు వారి వారి గ్రామాల్లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు అందించాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా వీడని వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి మొక్కలు ఎర్రబారాయని, వేరు కుళ్ళు పడ్డాయని, ఏపుగా పెరిగిన పత్తి వర్షపు నీటితో పూత, పిందె రాలి పోతుందని సాగుదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ధర లేక ఇబ్బందులు పడుతుండగా అధిక వర్షాలు మరింత ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తున్నాయని తెలిపారు.



రేపల్లె జలమయమైన మున్సిపల్ ఆఫీస్ రోడ్డు

6,800 ఎకరాల్లో పంట నష్టం

మూడు రోజుల నుంచి బాపట్ల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు శుక్రవారం సాయంత్రానికి శాంతించాయి. పంట నష్టాలపై ప్రాథమిక గణన చేపట్టిన వ్యవసాయశాఖ జిల్లాలో 6,800 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తేల్చింది. భారీ వర్షాలతో 74 గ్రామాల పరిధిలో 5,010 మంది రైతులకు నష్టం వాటిల్లిందని అంచనా వేవారు. తుది నివేదికలో ఈసంఖ్య దాదాపు 11,000 ఎకరాల వరకు ఉండొచ్చని సమాచారం. జె. పంగలూరు మండలంలో 2,500 ఎకరాల్లో మినుము, మార్టూరు మండలంలో 1,200 ఎకరాల్లో మినుము, పత్తికి 750 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ తేల్చింది. ఇంకొల్లు మండల పరిధిలో పత్తి, మినుము కలిపి దాదాపు 750 ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. రేపల్లె నియోజకవర్గంలో శుక్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షంపడింది. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు కాలనీలు జలమయ్యాయి. బస్సులు కూడా కదలకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాం డ్‌కే పరిమితమయ్యారు. చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె మండలాల్లో అధికవర్షం పడింది. చెట్లు, విద్యుత్‌స్తంభాలు నేలవాలాయి.



పొన్నూరు జీబీసీ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

వీడని వర్షంతో ఆందోళన

గుంటూరు, తెనాలి, పొన్నూరు, పెదనందిపాడు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా వ ర్షం కురిసింది. రాజధాని ప్రాంతంలోని గ్రామాలు, మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో కూడా రోడ్లు వర్షపు నీటితో నిండాయి. ప్రధాన రోడ్లతో పాటు పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి రోడ్లపై ప్రవహించాయి. ఇప్పటికే పత్తి, మినుము, సోయాబీన్, మొక్క జొన్న కోతదశలో ఉండగా వీడని వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిరప నాట్లు వేసిన రైతులు మొక్కలు నీటి లో నానుతుండడంతో ఉరకెత్తి చనిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొన్నూరులో మధ్యాహ్నం వరకు ఏకధాటిగా కురిసిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

టైరుపగిలి ఫ్లైఓవర్‌పై కారు బోల్తా



దెబ్బతిన్న కారు

పంగులూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): తిరుపతి నుండి విజయవాడకు వెళుతున్న కారు టైరు పగలడంతో ముప్పవరం ఫ్లైఓవర్‌పై తిరగబడింది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో విజయవాడకు వెళుతున్న కారు టైరుపగలడంతో ఒంగోలువైపు రహదారిలోకి పడిపోయింది. కారులో ప్రయాణిస్తున్న వారు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు. ఘటనతో ఒంగోలువైపు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా హైవే సిబ్బంది సకాలంలో చర్యలు చేపట్టారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి పెళ్ళూరు-వాసేపల్లిపాడు మధ్య పొలాల్లో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు శుక్రవారం ఒంగోలు తాలుకా పోలీసులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 55ఏళ్ళు ఉంటుందని, లేత బూడిద రంగు ప్యాంట్, బ్లూ కలర్ కట్‌బనీయన్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు 9121104780, 9121102127 సెల్ నంబర్లను సంప్రందిచాలని తాలుకా సీఐ విజయకృష్ణ కోరారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఒంగోలు నగరం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో శుక్రవారం జరిగింది. స్థానిక నగర శివారు ప్రాంతంలో ఉండే ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకునే నలుగురు విద్యార్థులు హౌసింగ్ బోర్డు కాలనీలో రేకుల ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. అయితే ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన బాపట్ల దిగ్విజయ్‌సాయిమణికంఠ (22) ఇనుప కమ్మీకి టవల్‌తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయగా వారు ఒంగోలు వచ్చి తమ కుమారుడి మృతదేహాన్ని తీసుకెళ్లారు. విద్యార్థి మృతికి గల కారణం తెలియాల్సి ఉంది.

పట్టాలెక్కనున్న అమృత్ 2.0

(5వ పేజీ తరువాయి)

నిర్వహిస్తారు. అయా పనులు పూర్తి చేస్తే పురపాలక సంఘాల్లో తాగు, మురుగు నీటి కష్టాలు తీరుతాయి.

చామ్ పద్ధతిలో పనులు

రాష్ట్రంలోనే తొలిసారిగా అమృత్ పథకం 2.0 కింద ప్రగతి పనులను నూతన విధానంలో చేపనున్నారు. రాయితీ హైబ్రీడ్ యాన్యుటీ మోడల్(చామ్) కింద పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానంలోనే టెండర్లు నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో వినియోగించిన పీపీపీ తరహాలోనే చామ్ విధానం కూడా ఉంది. 50 శాతం నిధులు ప్రభుత్వం ఇస్తుంది. 50 శాతం నిధులు కాంట్రాక్టర్ భరించాలి. సదరు సంస్థ ఖర్చు చేసే నిధులను వడ్డీతో కలిపి 40 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రతిపాదించిన పనులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. సదరు సంస్థ టెండరు దాఖలు చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు 15, 16 ఆర్థిక సంఘం నిధులు కూడా ఖర్చు చేస్తారు. మునిసిపాల్టీలు కూడా నిర్ణయించిన నిధులను వినియోగించాల్సి ఉంది.

అర్హులందరికీ ఇళ్లు మంజూరుచేయాలి

హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఏలూరి సమీక్ష



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ పక్కాఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పీఎంఏవై 2.0 గ్రామీణ్ పథకంపై ఎమ్మెల్యే ఏలూరి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మంజూరయ్యే పక్కాఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఏలూరి వివరించారు. అంతేగాకుండా ఎంపీడీవో తహసీల్దార్, హౌసింగ్ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి అధికంగా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పార్టీ నాయకులు లబ్ధిదారులకు అవగాహన కలిగించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద కుటుంబాలకు మంజూరుచేసే ఇళ్ల నిర్మాణాలను విజయవంతం చేసే దిశగా నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ఖాదర్‌వలి, తహసీల్దారు ప్రశాంతి, ఎంపీడీవో వై.శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ రాహుల్, పార్టీ నాయకులు, కామేపల్లి హరిబాబు, షేక్ రజాక్, కామినేని జనార్దన్, తాటి నాగేశ్వరరావు, కాకోలు వెంకటేశ్వర్లు, మిన్నెకంటి రవికుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలంలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో 125 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ.75 లక్షల విలువైన చెక్కులను నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకుల సమక్షంలో బాధితులకు అందజేశారు.

పోలియో రహిత సమాజమే రోటరీ లక్ష్యం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రోటరీ, ఆరోగ్యశాఖ అధికారులు

పర్చూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు రోటరీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా రోటరీ, వైద్యశాఖ సమన్వయంతో ప్రజలకు పోలియో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోటరీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి బొమ్మల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కోటా హరిప్రసాద్, కోమటి ఆంజనేయులు, పాబోలు ఉదయభాస్కర్, కేఎస్ఆర్‌కే ప్రసాద్, నాగబైరు శ్రీనివాసారావు, పోలిశెట్టి చంద్రశేఖర్ రావు, కాసా అశోక్ కుమార్, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

పంగులూరులో...

పంగులూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : పోలియోరహిత సమాజమే లక్ష్యంగా ప్రపంచవ్యాప్తంగా రోటరీక్లబ్ విశిష్టసేవలు అందిస్తోందని పంగులూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. పంగులూరులో ప్రపంచ పోలియో నివారణ దినోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ హెల్త్‌క్యాంప్ ఇన్‌చార్జ్ వీరరాఘవయ్య, కోశాధికారి షేక్ కాలేషావలి, సీపీఎం నాయకుడు నాగబోయిన రంగారావు, తలపనేని రామారావు, రోటరీ ప్రతినిధులు గుర్రం ఆంజనేయులు, చిలుకూరి ప్రసాదనాయుడు, ఏఎన్ఎం ఈవ్ న.రాణి, అంజమ్మ, సంధ్య, లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- గుండ్లకమ్మ ముంపు గ్రామాలను సందర్శించిన జేసీ గోపాలకృష్ణ

మద్దిపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్ పునరావాసకాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. శుక్రవారం మద్దిపాడు, ఘడియపూడి, బూరేపల్లి కాలనీలను ఆయన సందర్శించారు. ఆయా కాలనీవాసులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఘడియపూడి కాలనీకి శ్మశానస్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే శ్మశాన స్థలం కోసం అవసమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదిలక్ష్మిని ఆదేశించారు. బూరేపల్లి కాలనీలో పెండింగ్ పట్టాలు, ప్యాకేజీలు అందించాలని గ్రామస్థులు జేసీని కోరారు. మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ పాఠశాల వద్ద ఆగి స్కూలులోకి వెళ్లేందుకు మెరక తోలించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ఆర్ఐ రమణయ్య, సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, అన్నమనేని సుబ్బారావు, ఏడుగుండ్ల సత్యనారాయణ, చింతల శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎండ.. వాన

(5వ పేజీ తరువాయి)

జలమయమయ్యాయి. గురువారం వరకు పడిన వర్షంతో ఎక్కడికక్కడ పొలాలు నీటితో నిండిపోయాయి. పల్నాడు జిల్లా పరిధిలో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. పల్నాడులో అధిక వర్షాలు పత్తి, మిర్చి రైతులను దారుణంగా దెబ్బతీశాయి. డెల్టాలో వరి రైతుల వెన్ను విరిచాయి. గురువారం పడిపోయిన విస్తీర్ణం కంటే రెట్టింపు చేలు నేలవాలాయి. ముసురు పట్టి ఉండటంతో కంకులు కూడా తాలుగా మారిపోతాయని రైతులు తెలిపారు. నేలవాలిన చేలల్లో ఎకరాకు రెండు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడిలో నష్టం ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు. పడిపోయిన వరిని పైకిలేపి కట్టించేందుకు ప్రయాస పడుతున్నారు. అల్పపీడనం బలహీనపడినా, వాతావరణంలో మార్పులు లేకపోవడంతో నిజాంపట్నం హార్బర్‌లో శుక్రవారం కూడా మూడో నెంబరు ప్రమాద హెచ్చరికను కొనసాగించారు. వాతావరణ శాఖ నుంచి సమాచారం వచ్చేవరకు అదే కొనసాగుతుందని పోర్టు అధికారులు చెప్పారు. అయితే సముద్రంలో వేటపై ఆంక్షలు ఇంకా సడలించలేదని, ఎవరూ సముద్రంలోకి వెళ్లటానికి వీలులేదని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు కుదేలవగా ఈ నెల 27 నుంచి మళ్లీ భారీ వర్షాల హెచ్చరికలు వాతావరణ శాఖ చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు అప్రమత్తం..

వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో పల్నాడు జిల్లా పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే మండల కేంద్రాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయగా వాటిని కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా శుక్రవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశాలు ఉన్నందున ప్రజలు అటు వైపు వెళ్లరాదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా పిల్లేరు, పాటేళ్ల వాగు పరివాహక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. కృష్ణానదీ పరివాహక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల వీఆర్ఏలు వారి వారి గ్రామాల్లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు అందించాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా వీడని వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి మొక్కలు ఎర్రబారాయని, వేరు కుళ్ళు పడ్డాయని, ఏపుగా పెరిగిన పత్తి వర్షపు నీటితో పూత, పిందె రాలి పోతుందని సాగుదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ధర లేక ఇబ్బందులు పడుతుండగా అధిక వర్షాలు మరింత ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తున్నాయని తెలిపారు.

6,800 ఎకరాల్లో పంట నష్టం

మూడు రోజుల నుంచి బాపట్ల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు శుక్రవారం సాయంత్రానికి శాంతించాయి. పంట నష్టాలపై ప్రాథమిక గణన చేపట్టిన వ్యవసాయశాఖ జిల్లాలో 6,800 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తేల్చింది. భారీ వర్షాలతో 74 గ్రామాల పరిధిలో 5,010 మంది రైతులకు నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. తుది నివేదికలో ఈసంఖ్య దాదాపు 11,000 ఎకరాల వరకు ఉండొచ్చని సమాచారం. జె. పంగలూరు మండలంలో 2,500 ఎకరాల్లో మినుము, మార్టూరు మండలంలో 1,200 ఎకరాల్లో మినుము, పత్తికి 750 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ తేల్చింది. ఇంకొల్లు మండల పరిధిలో పత్తి, మినుము కలిపి దాదాపు 750 ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. రేపల్లె నియోజకవర్గంలో శుక్రవారం ఈదురుగాలులతో కూడిన వర్షంపడింది. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు కాలనీలు జలమయ్యాయి. బస్సులు కూడా కదలకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్‌కే పరిమితమయ్యారు. చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె మండలాల్లో అధికవర్షం పడింది. చెట్లు, విద్యుత్‌స్తంభాలు నేలవాలాయి.

వీడని వర్షంతో ఆందోళన

గుంటూరు, తెనాలి, పొన్నూరు, పెదనందిపాడు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. రాజధాని ప్రాంతంలోని గ్రామాలు, మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో కూడా రోడ్లు వర్షపు నీటితో నిండాయి. ప్రధాన రోడ్లతో పాటు పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి రోడ్లపై ప్రవహించాయి. ఇప్పటికే పత్తి, మినుము, సోయాబీన్, మొక్కజొన్న కోతదశలో ఉండగా వీడని వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిరప నాట్లు వేసిన రైతులు మొక్కలు నీటిలో నానుతుండడంతో ఉరకెత్తి చనిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొన్నూరులో మధ్యాహ్నం వరకు ఏకధాటిగా కురిసిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

స్థానిక సంస్థల బలోపేతం

ఆ దిశగా ప్రభుత్వం అడుగులు

వచ్చేనెల 1 నుంచి డీడీవో కార్యాలయాలు

ప్రారంభానికి సన్నాహాలు

పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయతీల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు క్లస్టర్ విధానంలో పనిచేస్తుండగా దానిని రద్దు చేసి స్వతంత్ర యూనిట్లుగా ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పంచాయతీల్లో ఇప్పటికే మండల స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు ఉండగా డివిజనల్ స్థాయిలో డివిజనల్ పంచాయతీ అధికారులు ఉన్నారు. ఇప్పుడు వారితో పాటు ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డీడీవో) కార్యాలయాలను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలను ఆ కార్యాలయ పరిధిలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం కావడంతో పాటు పంచాయతీలకు రావాల్సిన నిధులను కూడా దారిమళ్లించింది.



దీంతో జిల్లాలో 729 గ్రామపంచాయతీలు అంధకారంలోకి వెళ్లాయి. అయితే ప్రస్తుతం ఆయా పంచాయతీల్లో మెరుగైన పాలనను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. పంచాయతీల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సహకారంతో గ్రామాలభివృద్ధికి నిధులను సమకూర్చే విధంగా చూస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. అందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవడంతో రానున్న రోజుల్లో గ్రామపంచాయతీల ద్వారా మెరుగైన పాలనను అందించడమే కాకుండా ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వీలుగా చర్యలు చేపట్టారు.

చీరాల రైల్వేస్టేషన్‌లో ఎస్కలేటర్ సేవలు ప్రారంభం

అవీఇవీ

- 1, 2 ప్లాట్ ఫాంలపై ఏర్పాటు



ప్రారంభమైన ఎస్కలేటర్ సేవలు

చీరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : చీరాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణలో భాగంగా ఎస్కలేటర్ సేవలను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ప్లాట్ ఫాం నెం. 1, 2 లలో ఈ సేవలు ఇకపై అందనున్నాయి. ఈక్రమంలో స్థానిక రైల్వే బోర్డు సభ్యులు, బీజేపీ నేతలు ఆయా సేవలతో పాటు ప్రయాణికుల వెయిటింగ్ హాలును పరిశీలించారు. వీరిలో బండారుపల్లి హేమంత్‌కుమార్, ముప్పల వెంకటరమణ, అరవపల్లి కుమార్, భరణీ, రాంబాబు, దేవరాజ్, పి భరణి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయండి

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



నాయకులతో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

రామకృష్ణాపురం(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అంతకుముందు కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కనిగిరిలో చిట్టీల పేరుతో మోసం

మరికొంత వడ్డీలకు తీసుకుని.. రూ.8 కోట్లతో ఉడాయింపు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు



సీఐ ఖాజావలికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

కనిగిరి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కనిగిరి పట్టణంలో కొందరు పెద్ద మనుషుల్లా చలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్నారు. ఓ సంఘం రాష్ట్ర కార్యదర్శి పదవిలో ఉన్న వ్యక్తి చిట్టీలు వేసి దాదాపు రూ.8 కోట్లతో ఉడాయించిన వైనం వెలుగుచూసింది. దీంతో బాధితులు లబోదిబో మంటూ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. మారెళ్ళ ఉమాకాంత్ పట్టణంలో దాదాపు 300 మంది రూ.2లక్షల నుంచి రూ.10లక్షల చిట్టీలు వేస్తుంటారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి సోదరుడైన ఉమాకాంత్‌ను నమ్మి అందరూ మోసపోయినట్లు తెలుస్తుంది. చీటీలు వేసి మోసపోయిన వారు కొందరైతే, అప్పులిచ్చి మోసపోయినవారు మరికొందరున్నారు. ఈనెల 17 నుంచి కనపడకుండా పోవడంతో బాధితులకు అనుమానం వచ్చింది. ఉమాకాంత్ కుటుంబసభ్యుల వద్దకు బాధితులు వెళ్ళి విచారించగా సరైన సమాధానం చెప్పలేదు. తమకు సంబంధం లేదన్నట్లు మాట్లాడటంతో బాధితుల్లో ఆందోళన మొదలైంది. వారం రోజులుగా బాధితులు అతనికి ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు. దీంతో బాధితులు సీఐ ఖాజావలిని కలసి ఫిర్యాదు చేశారు. కాగా ఉమాకాంత్ కుటుంబసభ్యులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అతను కనిపించకుండా వెళ్ళిపోయాడని ఫిర్యాదు చేయటం గమనార్హం.

రేకుల ఇంటిలో అగ్నిప్రమాదం



కాలిపోయిన సామగ్రి

ఒంగోలు క్రైం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రేకుల ఇంటిలో అగ్నిప్రమాదం జరిగి లక్ష రూపాయలు ఆస్తినష్టం వాటిల్లింది. ఈ సంఘటన ఒంగోలు నగరం సంతపేట ఆంజనేయస్వామి దేవాలయంలో సమీపంలో వివరాలలోకి వెళితే.. వినోదరాయునిపాలెంనకు చెందిన ఎర్రిచర్ల శారద టైలరింగ్ పనులు చేసుకుంటూ సంతపేటలో రేకుల ఇంటిలో తన సోదరుడితో కలిసి నివాసం ఉంటున్నారు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వకపోతే సోదరి శారదను వేదిస్తుంటాడు. దీంతో గురువారం రాత్రి కూడా డబ్బులు అడగ్గా తన వద్ద లేవని ఇంట్లో నుంచి పక్కఇంటికి వెళ్ళింది. వెంటనే ఆమె సోదరుడు కూడా అతని స్నేహితులతో కలిసి బయటకు వెళ్ళిపోయాడు. కొద్దిసేపటికి ఇంట్లో మంటలు రావడంతో శారదను పక్కింటి వారు పిలిచి చెప్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న 10 బస్తాలు వడ్లు, బీరువా, డబుల్ కాట్ మంచం, టీవీ ఇంకా గృహోపకరణలు కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపకదళం వచ్చి మంటలను ఆర్పివేశారు. సుమారు లక్షరూపాయాలు నష్టం వాటిల్లినట్లు బాధితురాలు తెలిపారు.

సింగరాయకొండలో వర్ష బీభత్సం

పాకలలో రాష్ట్రంలోనే అత్యధికంగా 147.5మి.మీ వర్షపాతం

జలమయంగా మారిన లోతట్టు ప్రాంతాలు

తీరప్రాంత గ్రామాల్లో పర్యటించిన జడ్పీ సీఈవో, తహసీల్దార్







వర్షపునీటిని ఎక్స్‌కవేటర్ సహాయంతో బయటకు పంపిస్తున్న అధికారులు, బస్టాండ్ ప్రాంగణంలో నిలిచిన వర్షపునీరు, అప్పాపురం గిరిజనకాలనీలో పర్యటిస్తున్న తహసీల్దార్ రాజేష్

సింగరాయకొండ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నాలుగు రోజుల నుంచి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు భారీ వర్షం పడింది. శుక్రవారం ఉదయం 7 గంటలకు మండలంలోని పాకల గ్రామంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 147.5 మి.మీ వర్షపాతం నమోదైంది. వర్ష బీభత్సం దాటికి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు బయటకుపోక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని పాతపోస్టాఫీస్ వీధి, భైరాగిమన్యం, అరుణాకాలనీల్లో పల్లపు ప్రాంతాల్లోని పలు గృహాల్లోకి వర్షపు నీరుచేరడంలో ప్రజలు అవస్థలు పడ్డారు. సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలో లోతట్టుప్రాంతమైన ఎస్టీకాలనీ అప్పాపురంలో వర్షపు నీరు భారీగా నిలిచింది. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక టీడీపీ నేతలు వారికి భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఊళ్లపాలెం పంచాయతీ పరిధిలోని బేసిన్ పల్లెపాలెంలో వర్షపు నీరు బయటకు వెళ్లే వీలులేక వీధులన్నీ జలమయంగా మారాయి. పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని ఆంజనేయస్వామి గుడి ప్రహరీ గోడ కుప్ప కూలింది. జడ్పీ సీఈవో చిరంజీవి, తహసీల్దార్ ఎన్‌బీవీ రాజేష్ తీరప్రాంత గ్రామాలైన పాకల, ఊళ్లపాలెంతోపాటు సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని అప్పాపురంలో పర్యటించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు.

అవీ..ఇవీ..

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

పంగులూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): పంగులూరులో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ, క్యాంప్ ఇన్‌చార్జ్ చిలుకూరి వీరరాఘవయ్య తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక రోటరీక్లబ్ ప్రాంగణంలో పెదకాకానికి చెందిన శంకర్ నేత్రాలయం, రోటరీక్లబ్‌ఆఫ్ పంగులూరు వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పంగులూరు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చేపల చెరువు వేలం వాయిదా

బల్లికురవ, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని వైదన గ్రామ పంచాయతీకి చెందిన చెరువులలో చేపలు వేసి పెంచుకోనేందుకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి బి. ప్రసాదరావు, మండల డిప్యూటీ ఎంపీడీవో సుమతిల పర్యవేక్షణలో వేలం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు సమయం ఉండగా చేపల చెరువు వేలం పాట పాడేందుకు పాటదారులు ఎవరు రాలేదు. దీంతో అధికారులు సాయంత్రం వరకు వేచి చూసి మరో మారు వేలం పాట పెడతామని వాయిదా వేశారు. రెండు సంవత్సరాల కాలానికి రెండు చెరువులలో చేపలు వేసుకునే వీలు ఉందని నీరు కూడా పూర్తి స్థాయిలో ఉందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. మరో మారు పాట పెడతామని ఆసక్తి కలిగిన వారు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

- 8 మంది జూదరులు అరెస్ట్
- రూ. 4 వేలు స్వాధీనం

జాండ్రపేట(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని జాండ్రపేట సీతానగరంలోని పేకాట స్థావరంపై వన్‌టౌన్ సీఐ సుబ్బారావు ఆదేశాల మేరకు ఎస్సై రాజ్యలక్ష్మీ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 మంది జూదరులను అరెస్ట్ చేసి వారి నుండి రూ.4 వేలు స్వాధీనం చేసుకున్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

డీఎస్పీ ఎండీ మొయిన్



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ మొయిన్

వేటపాలెం(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్టేషన్‌లో కేసులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని డీఎస్పీ ఎండీ మొయిన్ అన్నారు. శుక్ర వారం రూరల్ సిఐ పంతగాని శేషగిరిరావుతో కలిసి వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. విధుల్లో సిబ్బంది అలసత్వం వీడాలని సూచించారు. పలు సూచనలు చేశారు. ఎస్సై పెనుమాల జనార్ధన్, స్టేషన్ సిబ్బంది అధికారుల వెంట ఉన్నారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

అద్దంకి, అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలో బాధపడుతూ పురుగు మందు తాగిన వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకొంది. మండలంలోని గోవాడకు చెందిన కాకాని మస్తాన్(55) అనారోగ్య సమస్యలతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రాథమిక వైద్యశాలకు అక్కడి నుంచి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అక్కడ మృతిచెందాడు. రిమ్స్ నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. మస్తాన్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వాహనాల బ్యాటరీలు అపహరణ



బ్యాటరీల అపహరణకు గురైన ట్రాక్టర్, జేసీబీ

అద్దంకి, అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్తదామావారిపాలెంలో నామ్ రోడ్డు వెంబడి ఖాళీ ప్రదేశంలో నిలిపి ఉంచిన వాహనాల బ్యాటరీలు అపహరణకు గురయ్యాయి. స్థానికుల కథనం మేరకు తిమ్మాయపాలేనికి చెందిన కాశయ్య, నాగులపాడుకు చెందిన శేషగిరిరావులు తమ ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్ అద్దంకిలోని కొత్త దామావారిపాలెం వద్ద ఖాళీస్థలంలో ఉంచారు. గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు మూడు ట్రాక్టర్లు, ఒక ఎక్స్‌కవేటర్‌లోని బ్యాటరీలను అపహరించుకు పోయారు. ఆనవాళ్లను బట్టి మూడు చక్రాల ఆటోలో వచ్చిన దొంగలు బ్యాటరీలు అపహరించుకు పోయినట్లు భావిస్తున్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో మూడురోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఏవో మాట్లాడుతు పంటలలో వర్షపు నీరు ఉంటే వెంటనే బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వరి పంట మునక వేస్తే ఎకరాకు 30 కిలోల యూరియా, 15కిలోల పొటాష్‌లను పైపాటుగా వేయాలన్నారు. మొక్క జోన్న పంటకు కూడా యూరియా వేసుకోవచ్చు అన్నారు. మెట్ట పంటల్లో తెగుళ్ల వ్యాపించే ప్రమాదం ఉందని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.





అద్దంకి బల్లికురవ రోడ్డులో రహదారిపైకి వచ్చిన నీరు, కొత్తపాలెం వద్ద నీటమునిగిన మిరప, చందలూరు వాగుపై ప్రహిస్తున్న నీరు, పంగులూరులో వర్షాలకు తడిచిన మినుము ఓదెలు

భారీవర్షాల బీభత్సం

- పొంగిపొర్లిన వాగులు
- పొలాల్లో నిలిచిన వర్షపునీరు
- పూర్తిగా నానిపోయిన మినుము

బల్లికురవ : మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల ధాటికి గ్రామాలలో ఉన్న వాగులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయి. కొంత కాలం నుంచి నీరు లేక ఒట్టిపోయిన వాగులు, వంకలు సైతం నీటితో కళకళలాడుతున్నాయి. గ్రామాలలో వర్షపు నీటి ఉధృతితో వీధులు జలమయమయ్యాయి. బల్లికురవ-అద్దంకి రోడ్డులో అంబడిపూడి వద్ద చెరువు అలుగు ఉధృతంగా రావడంతో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తహసీల్దార్ రవినాయక్ సూచనల మేరకు గ్రామ టీడీపీ నాయకులు దద్దాల అంజయ్య యంత్రంతో వాగును శుభ్రం చేయించారు. అలానే వీర్లచెరువు అలుగు పారడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిసంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి అధికారులతో దగ్గర ఉండి పరిశీలించారు. కొత్తపాలెం గ్రామం వద్ద తూర్పు వాగు ఉధృతితో పంట పొలాలు నీట మునిగాయి. గుంటుపల్లి అసిస్టు కాలనీ వద్ద వర్షపు నీటితో గృహాలలోకి నీరు చేరడంతో రెవెన్యూ అధికారులు నీరు బయటకు పంపే చర్యలు చేపట్టారు. అలానే కొణిదెన - గంగపాలెం గ్రామాల మధ్య నేలచప్టాలో వర్షపు నీరు నిలబడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వైదన, కొప్పెరపాడు, చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో ఉన్న చెరువులు భారీ వర్షాల వలన పూర్తిగా నిండాయి. మరో వారం రోజులు వర్షాలు ఇదేమాదిరిగా కురిస్తే పంటలకు నష్టంతో పాటు గ్రామాలలో గృహాలలోకి కూడా నీరు చేరే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● నీటమునిగిన పొలాలు

పంగులూరు : అల్పపీడన ప్రభావంతో గురు, శుక్ర వారాలలో ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు పొలాలు నీటమునగగా, వాగులు పొంగి ప్రవహించాయి. మండలంలోని చందలూరు ఊరవాగు వంతెనపై పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాలలో సాగులో ఉన్న మినుము పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. కోతదశలో ఉన్న మినుము పంట చేతికి దక్కదని కొండమూరు, ముప్పవరం, అలవలపాడు, రేణంగివరం, బూదవాడ గ్రామాల రైతులు వాపోతున్నారు. నిత్యం పడుతున్న వర్షంతో పొలాల్లో గడ్డిపెరిగి బీడుగా మారాయని, వ్యవసాయ పనులు నిలిచిపోవడంతో రబీ పంటసాగు ఆలస్యం అవుతుందని రైతులు భావిస్తున్నారు. గురువారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షపాతం 2.5. సెంటీమీటర్లుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

● అండర్‌పాస్ వద్ద భారీగా నిలిచిన నీరు

ఉప్పుటూరు(పర్చూరు) : అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. జాతీయ రహదారి అధికారులు ముందుచూపు చర్యలు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. దీనిలో భాగంగా పర్చూరు మండల పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో 167ఏ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన అండర్ పాస్ సరైన ముందుచూపు చర్యలు చేపట్టక పోవడం భారీగా నీరుచేరింది. దీంతో ఈ మార్గం ద్వారా రాకపోకలు సాగించాల్సిన ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షం కురిసినా అండర్‌పాస్‌లో నీరు చేరుతుండడంతో సమస్య జటిలంగా మారింది. ప్రస్తుతం ప్రజలు పడుతున్న సమస్యను దృష్టిలో పెట్టుకొని డ్రైన్ కాలువ ద్వారా నీటిని వెలుపలికి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

● మినుము పైరుకు అపార నష్టం

పంగులూరు : ఎడతెరపి లేకుండా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మినుము పంటకు తీవ్రనష్టం వాటిల్లిందని ఏవో డి.సుబ్బారెడ్డి తెలిపారు. సాగులో ఉన్న 2,500 ఎకరాల్లో మినుము పంటకు నష్టం వాటిల్లినట్లు ఉన్నతాధికారులకు ప్రాథమికంగా నివేదించనున్నట్లు ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని కొండమూరు, రేణంగివరం గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న మినుము పైరును స్థానిక రైతులతో కలసి శుక్రవారం పరిశీలించారు. అధిక వర్షంతో కోత దశకు చేరుకున్న మినుము పైరులో కాయకు బూజు వచ్చి రంగుమారడం, మొలకరావడంతో పాటు పూతరాలడం గుర్తించినట్లు తెలిపారు. నష్ట నివేదికపై ఉన్నతాధికారుల అనుమతి వచ్చిన వెంటనే సాగులో ఉన్న ప్రతి ఎకరాను పరిశీలించి నష్టం అంచనాలను రూపొందించనున్నట్లు తెలిపారు.

మార్టూరు : మూడు నాలుగురోజుల నుంచి అల్పపీడన ప్రభావంతో మండలంలో కురిసిన భారీ వర్షాలకు మినుము, పత్తి పంట దెబ్బతింది. వాటిలో మినుము పంట పూర్తిగా దెబ్బతింది. మండలంలో మినుము పైరును బొల్లాపల్లిలో 520, ద్రోణాదులలో 337, కోలలపూడిలో 64 ఎకరాలలో సాగు చేశారు. ఆగస్టు నెలలో పంటను సాగు చేశారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు మినుము పంటలో నీళ్లు నిలిచాయి. బయటకు వచ్చిన మినుము విత్తనాలు తడిసి బూజుపట్టేదశ కు చేరాయి. రైతులు ఎకరాకు రూ.20 వేలును పెట్టుబడిగా పెట్టారు. దీంతో మండలంలో వెయ్యి ఎకరాలలో మినుము పంట దెబ్బతిన్నట్లు ఏవో ప్రాథమిక అంచనా రిపోర్టులో పంపించారు. అదేవిధంగా మండలంలోని మార్టూరు, రాజుపాలెం గ్రామాలలో వేసిన 600 ఎకరాలలోని పత్తి పంట కూడా దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు ఇదే విధంగా మరింతగా వర్షాలు కొనసాగితే పత్తిపంట పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ మేరకు ప్రాథమిక అంచనా రిపోర్టును కూడా అధికారులు పంపించారు. ఇదిలా ఉండగా శుక్రవారం బొల్లాపల్లి, తాటివారిపాలెం గ్రామాలలో రైతులతో కలిసి దెబ్బతిన్న మినుము పంటను ఏవో లావణ్య పరిశీలించారు. ఇక రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి మినుము పంట రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

● పొంగి పొర్లుతున్న వాగులు వంకలు

వేటపాలెం(చీరాల) : కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షం శుక్రవారం అదే జోరుతో కుమ్మరించింది. వాగులు వంకలు వర్షపు నీళ్లతో పొంగి పొర్లాయి. ఇళ్లల్లో నుంచి ప్రజలకు బయటకు రావడానికి నానా ఇబ్బందులు పడ్డారు. రహదారులు, డ్రయిన్‌లు నిండాయి. దీంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అలాగే పలుచోట్ల దారి మళ్లించాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే స్థానిక పరిస్థితులు ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు గురు, శుక్ర వారాలు చినగంజాం, వేటపాలెం, చీరాల, ఇంకొల్లు కారంచేడు మండలాల అన్ని విద్యాలయాలకు సెలవు ప్రకటించింది. మరో అల్పపీడనం పొంచిఉన్నట్లు అధికారులు తెలుపడంతో ప్రజలు భీతిల్లుతున్నారు.

● నీటమునిగిన వరిపొలాలు

చినగంజాం : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని మున్నంవారిపాలెం గ్రామ సమీపంలోని మట్టిగుంట వాగుకు వరద రావడంతో ఆప్రాంతంలో నీటమునిగిన వరి పంట పొలాలను పర్చూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ లవన్న శుక్రవారం పరిశీలించారు. మట్టిగుంట వాగుకు వరద రావడంతో మున్నంవారిపాలెం ప్రాంతంలో 30 ఎకరాల్లో వేసిన వరి పంట నీట మునిగింది. వరద నీటిని త్వరతగతిన బయటకు పంపే విధంగా రైతులతో సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ ఏవో ఆర్.చంద్రశేఖర్‌ని ఆదేశించారు. వేసిన పంట దెబ్బతినకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



చినగంజాంలో సిబ్బందికి సూచనలిస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి లవన్న, పర్చూరు అండర్‌పాస్ వద్ద నిలిచిన నీరు

రహదారిపై గోతులతో వాహన చోదకులకు ఇక్కట్లు

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలోని భవానిసెంటర్‌లో పెద్ద గొయ్యి పడడంతో వాహనచోదకులు బెంబేలెత్తిపోతున్నారు. భవానిసెంటర్ నుంచి రేణింగవరం రోడ్డు కూడలిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో నామ్ రోడ్డులో ప్రయాణించే వాహనాలతో పాటు రేణింగవరం రోడ్డు వైపు మలుపు తిరిగే వాహనాల చోదకులు కూడా ఇబ్బంది పడుతున్నారు. అదే సమయంలో రేణింగవరం రోడ్డులోని కల్వర్టుకు కూడా గోతి ఏర్పడి ఇనుపచువ్వలు బయట పడ్డాయి. దీంతో ఒక వైపు పెద్ద గొయ్యి, మరో వైపు కల్వర్టుకు ఏర్పడ్డ గోతితో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.



అద్దంకి భవానీసెంటర్‌లో ఏర్పడిన గొయ్యి, రేణింగవరం దారిలో ఊచలు తేలిన కల్వర్టు

నాణ్యమైన మద్యం విక్రయానికి ప్రభుత్వం చర్యలు

- చీరాలలో ఎక్సైజ్ అధికారులతో పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే


అధికారులతో కలిసి సురక్ష యాప్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కల్తీ మద్యాన్ని నియంత్రించి నాణ్యమైన సరుకు అందించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. శుక్రవారం పట్టణంలో ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత నాగరాజు, బాపట్ల డీపీఈవో (ఎఫ్‌ఏసీ) వెంకటేశ్వర్లుతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సురక్ష యాప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 104 ఏ4 షాపులు, బార్లులో యాప్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపులపై ఇప్పటికే ఉక్కుపాదం మోపినట్లు వివరించారు. అక్రమ మద్యం వివరాలను టోల్ ఫ్రీ నెం.14405కు అందించాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. వారి వెంట సీఐ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తదితర సిబ్బంది ఉన్నారు.

పిచ్చికుక్క దాడిలో పలువురికి తీవ్ర గాయాలు


గాయపడ్డ బాలుడు

చెరుకూరు/ అడుసుమల్లి (పర్చూరు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పిచ్చికుక్కల దాడిలో పలువురు తీవ్రంగా గాయపడిన ఘటన పర్చూరు మండల పరిధిలోని చెరుకూరు, అడుసుమల్లి గ్రామాల్లో శుక్రవారం చోటుచేసుకుంది. చెరుకూరులోని నలుగురు వ్యక్తులను పిచ్చికుక్క గాయపరచగా, అడుసుమల్లిలో మరో నలుగురు వ్యక్తులను కరిచాయి. దాడివిషయం తెలియడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళ నకు గురయ్యారు. క్షతగాత్రులను స్థానికంగా ఉన్న చెరుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నందించారు. వీధి కుక్కలతోపాటు, పిచ్చికుక్కలు దాడిచేసి గాయపరుస్తున్నాయని కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. పలుమార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా, పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు దృష్టిసారించి వీధికుక్కలను అడవి ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గృహనిర్మాణాన్ని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

ఇంకొల్లు, అక్టోబరు 24,(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో పెద్దఎత్తున గృహనిర్మాణ కార్యక్రమం చేపడుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల మేరకు ఎంట్రీ చేయడం ద్వారా ఎటువంటి లోపాలు లేకుండా ప్రగతి సాధించవచ్చన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సమీక్షలో హౌసింగ్ డీఈ ఖాదర్‌వలి, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు. నాగండ్ల టూ పావులూరు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. నిర్మాణపు పనులలో నాణ్యతను పరిశీలించారు. నాగండ్ల, పావులూరు, నక్కలపాలెం, కొత్తపాలెం గ్రామాల ప్రజలు ఏలూరికి ఘనంగా స్వాగతం పలికారు. ఏళ్లతరబడి ఈ రహదారిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని కూటమి ప్రభుత్వంలో మీ సహకారంతో నూతనంగా బీటీ రోడ్డు నిర్మించడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షులు నాయడు హనుమంతరావు, ఇంకొల్లు పీఏసీఎస్ ఛైర్మన్ కరి శ్రీనివాసరావు, ఆయా గ్రామాల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా మస్తాన్ శ్రీధర్ బాధ్యతలు


డిప్యూటీ ఎంపీడీవోను అభినందిస్తున్న ఎంపీడీవో వరూధిని, సిబ్బంది

అద్దంకిటౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అద్దంకి మండల డిప్యూటీ ఎంపీడీవోగా మస్తాన్ శ్రీధర్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. వేటపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై అద్దంకి మండలం డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతులు చేపట్టారు. నూతనంగా విధులలో చేరిన మస్తాన్ శ్రీధర్‌కు ఎంపీడీవో బి.వరూధిని, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

ఇంకొల్లులో పోలియోపై అవగాహన ర్యాలీ

ఇంకొల్లు,అక్టోబరు 24,(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలియోపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పల్స్‌పోలియోపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కలిపించారు. పోలియోను తరిమికొట్టాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు బలగం కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రాఘవరెడ్డి, కోశాధికారి గోరంట్ల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. శుక్రవారం కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ దాచర్ల వెంకటరమణయ్య నాల్గవ డివిజన్‌లోని మస్టర్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలలోనూ విధులు నిర్వర్తిస్తున్న కార్మికులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా కార్పొరేషన్ తరుపు నుంచి రెయిన్ కోట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి నిత్యం పనిచేస్తున్న కార్మికులు వ్యక్తిగత ఆరోగ్యంపైనా దృష్టి సారించాలన్నారు. పనిచేసే సమయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీ భూపాల్‌రెడ్డి, డాక్టర్ వైష్ణవి పాల్గొన్నారు.

గుండ్లకమ్మ వంతెనకు పొంచి ఉన్న ముప్పు

- రెండు దశాబ్దాలుగా తాత్కాలిక మరమ్మతులతోనే సరి
- చినుకు పడితే మొదటికి వస్తున్న సమస్య


గుండ్లకమ్మ వంతెనపై ఏర్పడ్డ గోతులు

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ నదిపై ఉన్న వంతెన వద్ద ఎప్పు డు ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. అద్దంకి- దర్శి రోడ్డులో అద్దంకి పట్టణం సమీపంలో గుండ్లకమ్మ నదిపై సుమారు ఐదు దశాబ్దాల క్రితం వంతెన నిర్మించారు. అయితే రెండు దశాబ్దాల క్రితం కొన్ని కారణాలతో వంతెన కుంగింది. దీంతో కొంతకాలం పాటు రాకపోకలు నిలిపివేశారు. అనంతరం తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్ధరిం చారు. దీంతో రెండు దశాబ్దాలుగా రాకపోకలు సాగిస్తునే ఉన్నారు. అయితే వంతెనపై తరచూ గోతులు పడడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారు. దీంతో శిథిలావస్థకు చేరిన వంతెనపైనే ప్రజలు రాకపోకలు సాగిస్తు న్నారు. వంతెనకు చేసిన మరమ్మతులు చిన్నపాటి వర్షం కురిసినా, వెంటనే మరలా పూర్వ స్థితికి చేరుతోంది. తారు రోడ్డుపై గోతులు పడ్డ విధంగానే వంతనపై కూడా గోతులు పడ్డాయి. శ్లాబులో వేసిన ఇనుప చువ్వలు కూడా బయటపడ్డాయి. దీంతో రాక పోకలకు వాహనచోదకులు ఆందోళన చెందు తున్నారు. అయితే ఏ సమయంలో కూలు తుందో అని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఒక వేళ జరగరానిది ఏదైనా జరిగి వంతనపై రాకపోకలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి గుండ్ల కమ్మ నదిపై కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని వాహన చోదకులు, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


గోతుల వెంబడి వెళుతున్న వాహనాలు